# వినుకొండ వార్త

website:vinukondavartha.com
vnkvartha@gmail.com

దినపత్రిక

సంపుటి : 7  సంచిక : 315 | గుంటూరు | శుక్రవారం 13 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : రూ.2.00/-


# జిల్లాలను ప్రమోట్ చేయండి

## పెట్టుబడులను ఆకర్షించండి

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కలెక్టర్లకు ర్యాంకింగులిస్తాం
- కమిట్మెంట్... కన్విన్స్... కో-ఆపరేట్
- పెట్టుబడులను రాబట్టేందుకు కలెక్టర్లకు 3సి ఫార్మూలను నిర్దేశించిన ముఖ్యమంత్రి
- అమరావతిలో క్రియేటివ్ సిటీ, హిందూపూర్‌లో ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు ప్రకటన
- 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో పెట్టుబడులు, టూరిజం శాఖలపై సీఎం సమీక్ష






**అమరావతి, మార్చి 12 (వి.ఎన్.కే వార్త) :** పెట్టుబడులు రాబట్టడం ఆయా శాఖలకు సంబంధించిన అంశంగా కాకుండా... జిల్లా కలెక్టర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు పెట్టుబడులు రాబట్టుకునేలా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లో పెట్టబుడులను రాబట్టేలా కలెక్టర్లు కమిట్మెంట్‌తో పెట్టుబడిదారులను అన్వేషించి... పెట్టుబడులు పెట్టేందుకు కన్విన్స్ చేసి... ముందుకు వచ్చిన వారికి పూర్తిగా కో-ఆపరేట్ చేయాలంటూ జిల్లా కలెక్టర్లకు 3సి ఫార్మూలను సీఎం చంద్రబాబు నిర్దేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజున ముఖ్యమంత్రి వివిధ అంశాలపై సమీక్షించారు. పెట్టుబడి, టూరిజం శాఖలపై జరిగిన చర్చలో సీఎం కీలకాంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వేగంగా గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి. పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. పెట్టుబడులు వస్తే... స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ పేరుతో అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ రీజిజయన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్, తిరుపతి రీజియన్ కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారు. రీజియన్ల వారీగా పరిశ్రమలు, పెట్టుబడులు, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ఈ అధికారులు తీసుకుంటారు. పెట్టుబడులపై ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేందుకు తక్షణం చర్యలు చేపట్టాలి. అనుమతులు వేగంగా ఇవ్వటంతో పాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలి. పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారు. ఓర్వకల్లులో పారిశ్రామిక క్లస్టర్ రూపకల్పన చేశాం. ఇప్పుడు ఎయిర్ పోర్టు లాంటి మౌలిక సదుపాయాలు కూడా వచ్చాయి. ఇప్పుడు భవిష్యత్తులో ఓ మేజర్ పారిశ్రామిక హబ్ గా మారుతుంది. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఆ పారిశ్రామిక క్లస్టర్ గా తయారు కావాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

### పెట్టుబడులపై జిల్లాల్లోనూ సమావేశాలు పెట్టాలి



"పెట్టుబడులపై జిల్లాల్లో కూడా సమావేశాలు నిర్వహించాలి. పెట్టు బడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసు కోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంపై జిల్లాల వారీగా ర్యాంకులిస్తాం. 2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెట్టింది... వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారు. 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని బెంగళూరుకు పోటీగా తీర్చిదిద్దాం. మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం... ఎకో సిస్టం కల్పించాం. ఇప్పుడు ఆ ఫలితాలు హైదరాబాద్ అనుభవిస్తోంది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం అదే తరహా ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి... లేదా ఐటీని ప్రమోట్ చేయాలి... ఎంఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి.. అగ్రికల్చర్ ప్రమోట్ చేయాలి. ఇలా ఏదో ఒక రంగంలో ఆయా జిల్లాలకున్న ప్రత్యేకతలను, అనుకూలతలను దృష్టిలో పెట్టుకుని ఆయా రంగాల్లో అభివృద్ధి చేయాలి. జిల్లాలకున్న అడ్వాంటేజీలను ప్రమోట్ చేసి పెట్టుబడులను ఆకర్షించాలి. పెట్టుబడులు పెట్టేవారందరూ తమ దగ్గరకే రావాలని జిల్లా కలెక్టర్లు... మంత్రులు అనుకోకూడదు. పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలి. ఇదే విధంగా హైదరాబాద్ ను ప్రమోట్ చేయడం వల్లే ఐఎస్బి వచ్చింది. జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలి. తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్నిప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే లాంటి ఇన్ఫ్రా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. హిందుపూర్ సమీపంలో ఎలక్ట్రానిక్స్ సిటీని ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

### ఆతిథ్య రంగంలో అభివృద్ధికి ఆస్కారం

'ఏపీలో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయి. అందుకే పర్యాటకానికి పారిశ్రామిక హోదాను కల్పించాం. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారు. ఏపీలో అనేక చరిత్రాత్మక ప్రాంతాలు.. ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసే అంశంపై ఫోకస్ పెట్టాలి. పురాతన కట్టడాలు చాలా ఉన్నాయి.. వాటికి ఎంతో చరిత్ర ఉంటుంది.. వాటిని ఎంకరేజ్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల హోటల్ గదులు సిద్ధం కావాలి. వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టేలు పెద్ద ఎత్తున రావాలి. కన్వెన్షన్ సెంటర్లు, మైస్ సెంటర్లు నిర్మాణం చేయాలి. యుద్ధ ప్రభావాల నేపథ్యంలో విదేశాల కంటే స్థానికంగా ఉండే పర్యాటకానికి పెద్దఎత్తున ఆకర్షణ పెరుగుతుంది. దేవాలయాలు పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రాలతో పాటు... మానసిక ఉల్లాసాన్ని కలిగించే ప్రాంతాలు వాటిని అభివృద్ధి చేయాలి. పాపికొండలు, గండికోట భారత్ కే గ్రాండ్ కాన్యన్, సూర్య లంక మరో గోవాగా తయారవుతుంది. జిల్లాల వారీగా ఆయా ప్రాంతాల్లో ఉన్న పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలి. టూరిజం ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయటంతో పాటు మాన్యుమెంట్లను కూడా అభివృద్ధి చేయాలి. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తే మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుంది. కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరు. పులికాట్ సరస్సులో పర్యాటక ప్రాజెక్టును ప్రతిష్టాత్మక కంపెనీలకు అప్పగించి అభివృద్ధి చేయాలి. స్థానికుల్ని ఈ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం చేయటం ద్వారా వేగంగా అభివృద్ధి జరుగుతుంది. జాతీయ రహదారులపై వే సైడ్ అమెనిటీస్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, నైట్ హాల్ట్ కోసం గదులు నిర్మాణం చేపడితే పెట్టుబడులు వస్తాయి. ఏపీఐఐసీ ద్వారా చేసే ల్యాండ్ అలాట్మెంట్ లో 5 ఎకరాల వరకూ కేటాయింపులు చేసేలా జిల్లా కలెక్టర్లకు ఆథరైజేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. విజయవాడలోని డిస్నీల్యాండ్, భవానీ ఐ ల్యాండ్ లను పర్యాటకంగా అభివృద్ధి చేద్దాం. అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటు చేస్తాం. అమరావతిలో కంటెంట్ క్రియేషన్ చేసే వారిని ప్రొత్సహిస్తాం. ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్ద పీట వేస్తాం. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ పెరిగేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం"అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధశాఖలఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.



## జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు

**కావలి:** దేశీయ రక్షణ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడంతో పాటు దేశ సముద్ర సాంకేతిక సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో కీలకమైన ముందడుగు పడింది. నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్ మెంట్ సెంటర్ ను అభివృద్ధి చేయనుంది. ముందుగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు చేరుకున్న మంత్రి లోకేష్‌కు సంస్థ నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం సాగర్ డిఫెన్స్ పరిశ్రమకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరిం చారు. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ప్రాజెక్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అటానమస్ మారిటైం షిప్ బిల్డింగ్, సిస్టమ్స్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు సాగర్ డిఫెన్స్ సంస్థ మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా వెయ్యి మందికి పైగా ఉద్యోగాల కల్పన జరగనుంది. మిగతా 8లో...

## ఒక గొప్ప పరిశ్రమ 'సినిమా'

### సినీ పరిశ్రమను అభివృద్ధికి అన్ని రకాలుగా సహకారం అందిస్తాం : ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ :** సినిమా రంగం కూడా ఒక గొప్ప పరిశ్రమగా, తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. సినిమా పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడంతో పాటు అభివృద్ధికి అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. సినీ నిర్మాత అల్లు అరవింద్ కుటుంబం కోకాపేటలో నిర్మించిన దేశంలోని అతిపెద్ద డోల్బీ అల్లు సినిమాస్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాల తరహాలో సినిమా ఇండస్ట్రీగా ఎదగాలని ఆకాంక్షించారు. సినిమాలు మధ్య తరగతి వారిపై అత్యంత ప్రభావం చూపిస్తున్నాయని, జీవితంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవడానికి, సామాజిక కోణంలో సినిమాలు అత్యంత ప్రభావం చూపిస్తాయని అన్నారు. హాలీవుడ్ సినిమాలను చూడటం కాకుండా మనం తీయగలిగే స్థాయికి ఎదగాలని కోరారు. ఇక్కడి సినిమా రంగం ఒక నాలెడ్జ్ హబ్‌గా ఎదగాలని, నాలెడ్జ్ హబ్ క్రియేట్ చేసినప్పుడే గొప్పగొప్ప సినిమాలు తీయగలమని అన్నారు. తెలుగు సినిమా రంగం పాన్ ఇండియాతో కాకుండా హాలీవుడ్‌తో పోటీ పడాలన్నారు. అల్లు అరవింద్ కుటుంబం ఎంతో ఇష్టంతో నిర్మించిన ఈ డాల్బీ థియేటర్ తెలంగాణకు మంచి పేరు తెస్తుందని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్య క్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే కుందూ రు జయవీర్, గీతా ఆర్ట్స్ అధినేత, సినీ నిర్మాత అల్లు అరవింద్, తెలంగాణ ఫిలిమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, నటుడు అల్లు అర్జున్‌తో పాటు సినిమా రంగానికి చెందిన అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు.

## టైలరింగ్, కంప్యూటర్ ట్యాలీ, బ్యూటీ పార్లర్ కోర్స్‌ల్లో ఉచిత శిక్షణ

**గుంటూరు, మార్చి 12 ( వి ఎన్ కే వార్త) :** టైలరింగ్, కంప్యూటర్ ట్యాలి, బ్యూటీ పార్లర్ కోర్స్ ల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు యూనియన్ గామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ టి.సందీప్ బాబు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. టైలరింగ్ కోర్సును ఏప్రిల్ 2వ తేదీన, కంప్యూటర్ ట్యాలి కోర్సును ఏప్రిల్ 6వ తేదీన, బ్యూటీ పార్లర్ కోర్సును ఏప్రిల్ 20వ తేదీన ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని వివరించారు. ఈ శిక్షణకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలు అర్హులన్నారు. కంప్యూటర్ ట్యాలీలో కోర్సును పురుషులు కూడా అర్హులేనని చెప్పారు. ఉచిత శిక్షణ కాలంలో ఉచిత భోజన సదుపాయం, ఉచిత హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. 19 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా తమ వివరాలను గుంటూరు కొత్తపేట ఓల్డ్ బ్యాంక్ స్ట్రీట్, డోర్ నెంబరు 14-1-14 చిరునామాలో ఉన్న యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో నమోదు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు తెల్ల రేషన్ కార్డు కాపీ, ఆధార్ కార్డు కాపీ, నాలుగు పాస్‌పోర్టుసైజు ఫోటో లు, 10వ తరగతి సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశా రు. వివరాలకు 08632336912, 9700687696, 8125397 953, 9949930155 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని వివరించారు.

## 13న కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

**గుంటూరు, మార్చి 12 ( వీ ఎన్ కే వార్త ) :** కవయిత్రి ఆతుకూరి (మొల్ల) మొల్లమాంబ జయంతి వేడుకలను ఈ నెల 13వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యములో 13వ తేది ఉదయం 10 గంటల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, బి.సి. సంఘాల నాయకులు తదితరులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## కిరాణాషాపులో చోరీ..

### రూ.7 వేలు అపహరణ

**చోరీకి గురైన రామగురువులుకు చెందిన కిరాణాషాపు**



**రెంటచింతల వి ఎన్ కే వార్త :** మండల కేంద్రమైన రెంటచింతలలోని ఓ కిరాణాషాపులో గురువారం తెల్లవారు జామున చోరీ జరిగిన ఘటన చోటుచేసుకుంది. మాచర్ల-గుంటూరు ప్రధాన రహదారికి సమీపంలో పోలీసు స్టేషన్ కు వెళ్లు రహదారిలో ఉన్న పెరుమాళ్ల రామగురువులుకు చెందిన కిరాణాషాపుకు వేసిన తాళాలు పగులగొట్టి షెల్టర్ కొంతభాగం పైకిఎత్తి గల్లపెట్టెలో నున్న సుమారు రూ.7 వేలు నగదును చోరీ చేసినట్లు భాదితుడు వాపోయాడు. 25 సం. నుంచి ఈ షాపులో ఉంటూ వ్యాపారం చేసుకుంటున్నట్లు ఎప్పుడు ఇటువంటి ఘటన జరగలేదన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పాలువాయిగేటు, మంచికల్లు గ్రామాలలో ఒకే రోజు చోరీలు జరిగిన విషయం మరువకముందే పోలీసు స్టేషన్ కు వెళ్ళే రహదారిలోనే మరో చోరీ జరగడం తో ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతుంది. మండలంలోని గ్రామాలలో నున్న ప్రదాన కూడలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గరిష్ట ఉష్ణోగ్రత 41.2 డిగ్రీలు

**రెంటచింతల వి ఎన్ కే వార్త :** మండల కేంద్రమైన రెంటచింతలలో గురువారం గరిష్ట ఉష్ణోగ్రత 41.2 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 23.6 డిగ్రీలుగా నమోదైంది. సుర్రుమంటు కాస్తున్న ఎండలకు గ్రామస్తులు. హడలిపోతున్నారు. ఉదయం 10 గం.లనుంది సాయంత్రం 4 గం.ల వరకు కూడ ఎండ తీవ్రత తగ్గకపోవడంతో గ్రామంలోని ప్రధాన వీధులన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి.. మార్చి రెండో వారంలోనే 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదుకావడంతో రానున్న ఏప్రిల్, మే నెలలో ఎండల తీవ్రత ఇంకేంత పెరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మండుతన్న ఎండలకు వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందజేత



**అమరావతి వి ఎన్ కే వార్త :** మండల కేంద్రమైన మల్లాది గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర వైసిపి సిఈసి సభ్యులు వెంపా జ్వాలా లక్ష్మీనరసింహారావు పరీక్ష మెటీరియల్ ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వెంపా జ్వాలా లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి వారికి పరీక్షకు అవసరమైన ఫ్యాడ్, స్కేలు, పెన్నులు, పెన్సిల్లు అందజేయడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువే విద్యార్థులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో భవిరిశెట్టి అమరేశ్వరావు, బత్తినేని రామారావు, వెంపా శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కట్టడికి వీడియో ప్రచార చిత్రాల ఆవిష్కరణ




**ప్రజల అవగాహన కోసం 24 రకాల సైబర్, ఆర్థిక నేరాలపై 24 షార్ట్ ఫిలింలు**

**విశాఖ పోలీసులు రూపొందించిన షార్ట్ ఫిలింలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి**

**అమరావతి, మార్చి 12:(వి. ఎన్. కె. వార్త ) :** సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు సహా ఇతర ఆర్థిక నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా విశాఖ పోలీసులు రూపొందించిన వీడియో ప్రచార చిత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. గురువారం జరిగిన జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ఈ వీడియోలను వీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రాత బాగ్చీని అభినందించారు. మొత్తంగా 24 రకాల సైబర్ నేరాల మోడస్ ఆపరేండీపై 24 రకాల షార్ట్ ఫిలింలను విశాఖ పోలీసులు రూపొందించారు. దేశ వ్యాప్తంగా సైబర్, ఆర్థిక నేరాలు, డిజిటల్ మోసాల బారిన పడి రూ. 30,211 కోట్లను ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రికి బాగ్చీ వివరించారు.

ఇక రాష్ట్రంలో 2021లో రూ. 34 కోట్లు, 2022లో రూ. 117.50 కోట్లు, 2023లో రూ. 378 కోట్లు సైబర్ ఫ్రాడ్ వల్ల ప్రజలు నష్టం పోయారని తెలిపారు. 2024లో రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలకు సంబంధించి 66,507 ఫిర్యాదులు అందితే రూ. 974.12 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వెల్లడించారు. 2025లో 64,048 ఫిర్యాదులు రాగా రూ. 828 కోట్లను సైబర్, ఆర్థిక, డిజిటల్ ఫ్రాడ్ వల్ల ప్రజలు నష్టపోయారని బాగ్చి చెప్పారు. ఇక విశాఖ విషయానికి వచ్చేసరికి 2019 నుంచి ఇప్పటి వరకు మొత్తంగా రూ. 304 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. ఇలాంటి మోసాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఈ షార్ట్ ఫిలింలను రూపొందించినట్టు విశాఖ సీపీ బాగ్చీ సీఎంకు వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించేలా చక్కటి షార్ట్ ఫిలింలు రూపొందించినందుకు విశాఖ సీపీ ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఎస్ సాయి ప్రసాద్ సహా ఇతర పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నరసరావుపేటలో ఘనంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ





**పల్నాడు జిల్లా బ్యూరో, నరసరావుపేట మార్చి 12, వి.ఎన్.కె. వార్త :** పేద ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. నరసరావుపేట లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, నియోజకవర్గానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు రూ. 28,77,774/- విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు 15 విడతల్లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, ఇది ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. గత రెండేళ్లలో నరసరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్‌కు దాదాపు 15 కోట్ల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు, అలాగే ఎల్.ఓ.సి రూపంలో మరో 3 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు నెలకు రూ. 10,000, పక్షవాతం, ఇతర తీవ్ర అనారోగ్య సమస్యలతో బెడ్ కే పరిమితమైన వారికి నెలకు రూ. 15,000 వరకు పెన్షన్ అందజేస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని గుర్తుచేశారు. పేదవాడి పెదవిపై చిరునవ్వు చూడాలనే తపనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు ఈ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని, వారికి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, కూటమి నాయకులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ క్రీడలు







**గుంటూరు, మార్చి 12 (వి. ఎన్. కె. వార్త ) :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది క్రీడలు గుంటూరు పెరేడ్ గ్రౌండ్ లో గురువారం ఘనంగా జరిగింది. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డా. కె. శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 50 మీటర్లు, వంద మీటర్లు, నాలుగు వందల మీటర్ల పరుగు పందేలు, వాలి బాల్, షాట్ పుట్, లాంగ్ జంప్, టెన్ని కోయిట్, ట్రిపుల్ జంప్, చెస్ తదితర విభాగాల్లో పురుషులు, మహిళలకు పోటీలు నిర్వహించారు. శుక్రవారం క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తుందని చెప్పారు. నిత్యం విధులు నిర్వహణలో ఉండటం జరుగుతోందని, ఇటువంటి క్రీడలు మానసిక, శారీరక ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉద్యోగులు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండాలని తద్వారా విధులు సమర్థవంతంగా నిర్వహించగలరని చెప్పారు. క్రీడల్లో పాల్గొనాలని, యోగా చేస్తూ ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. రోజులో కనీసం ఒక గంట పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. విధులు ఎంత ముఖ్యమో కుటుంబం అంత ముఖ్యమని, కుటుంబానికి కూడా కొంత సమయం కేటాయించాలని, పిల్లల చదువు, భవిష్యత్తు పట్ల కొంత దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అడిషనల్ యస్. పి ఎ ఆర్ డి. హనుమంతు, గుంటూరు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి అరుణ కుమారి,రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నరసింహ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామేశ్వరరావు, కానిస్టేబుల్స్ అండ్ హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమణ, ఉమ్మడి గుంటూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యశోదర దేవి, ఉమ్మడి గుంటూరు జిల్లా కానిస్టేబుల్స్ అండ్ హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటయ్య, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలి







**నగర పాలక సంస్థ, గుంటూరు( వి. ఎన్.కె వార్త ) :** గుంటూరు నగరపాలక సంస్థ ఎన్టీఆర్ స్టేడియంను నూతన పాలకవర్గం అభివృద్ధి పథంలో నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గురువారం నగర కమిషనర్ కె.మయూర్ అశోక్, స్టేడియం పాలకవర్గంతో కలిసి స్టేడియంలోని షటిల్ కోర్ట్, జిమ్ లు, బిలియర్డ్స్ బోర్డ్, టేబుల్ టెన్నిస్ కోర్టతో పాటు స్టేడియంను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం అనంతరం ఎన్నిక కాబడిన ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం స్టేడియం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలను, సభ్యులను భాగ స్వాములను చేస్తూ స్టేడియంలో అభివృద్ధి పనులు చేపట్టడం, మెరుగైన వసతులు కల్పనకు కృషి చేయాలని సూచించారు. కమిషనర్ తొలుత స్టేడియంలో ఉన్న వసతులు, క్రీడా సదుపాయాలు, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ స్టేడియానికి ప్రస్తుతం వస్తున్న ఆదాయానికి మించి సిబ్బంది జీతభత్యాలు, నిర్వహణ ఖర్చులు ఉంటున్నాయన్నారు. స్టేడియంలో మెరుగైన వసతుల కల్పన ద్వారా స్టేడియం ఆదాయం పెంపుకు అవకాశం కల్గుతుందన్నారు. స్టేడియంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వాటిలో పాలకవర్గం, సభ్యులు, స్థానికుల భాగస్వామ్యంపై పాలకవర్గం చర్చించి నివేదిక ఇవ్వాలన్నారు. సదరు నివేదిక మేరకు జిఎంసి నుండి కూడా తగిన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు రానున్నందున అన్ని కోర్ట్ లు, గ్రౌండ్ లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకంగా స్విమ్మింగ్ పూల్ పై దృష్టి సారించాలన్నారు. స్టేడియంలో జిమ్ కోసం నిర్మాణం చేసిన భవనాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. అనంతరం పండరీపురంలో పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, రోడ్ల మీద చెత్త వేసే వారిపై భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులను ఆదేశించారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం సెక్రెటరీ వజ్జా రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ దామా మహేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పాకనాటి ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ కందే కాంతారావు, ఈసి సభ్యులు వెంకట రత్తయ్య, హనుమంతరావు, జి.యామిని శివజ్యోతి, ఎల్,అంజలి, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# హైవేల వెంట వేసైడ్ అమెనిటీస్‌కు పెట్టుబడిదారుల ఆసక్తి





## ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

## జిల్లా కలెక్టర్ ప్రతిపాదనకు అనుగుణంగా పశు భీమా యోజన పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ.11 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంచిన ముఖ్యమంత్రి

**నెల్లూరు, మార్చి 12:( వి ఎన్ కే వార్త) :** జిల్లాలో రోడ్డు, హైవే మార్గాల వెంట ప్రయాణికులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలను కల్పించే వేసైడ్ అమెనిటీస్ ఏర్పాటుకు పెట్టుబడిదారుల నుంచి గణనీయమైన ఆసక్తి వ్యక్తమవుతోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారుగురువారం అమరావతి లోని రాష్ట్ర సచివాలయం 5వ బ్లాక్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన 6వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండవ రోజు సమావేశంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ.. జిల్లాలో వేసైడ్ అమెనిటీస్ ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారుల నుంచి గణనీయమైన ఆసక్తి వ్యక్తమవుతోందని తెలిపారు. రోడ్డు పక్కన, ముఖ్యంగా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల వెంబడి ఈ వేసైడ్ సౌకర్యాల నిర్మాణానికి భూములను కొనుగోలు చేయాలని కొంతమంది పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారని, ఇప్పటికే కొన్ని అనుకూల స్థలాలను కూడా గుర్తించినట్లు ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టుల్లో ప్రయాణికులకు సౌకర్యంగా ఫుడ్ కోర్టులు, పెట్రోల్ బంకులు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని చెప్పారు. అదనంగా ప్రజలకు వినోదాన్ని అందించే విధంగా ఫన్ పార్క్ ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా ఉందని తెలిపారు.

అయితే ప్రస్తుతం ఈ ప్రాజెక్టుల్లో వసతి గదులు ఏర్పాటు చేసే ప్రణాళిక లేదని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా ప్రాసెస్ చేయాలా, లేక ఆంధ్రప్రదేశ్ టూరిజం డిపార్ట్మెంట్ ద్వారా ప్రాసెస్ చేయాలా అన్న దానిపై కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పశు భీమా యోజన పథకం కింద జిల్లాకు కేటాయించిన నిధులను రూ.11 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంచాలని జిల్లా కలెక్టర్ కోరగా, వెంటనే ముఖ్యమంత్రి ఆ ప్రతిపాదనను ఆమోదిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు.

# అక్రమాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ సస్పెండ్

## నగర కమిషనర్ కె.మయూర్




**నగర పాలక సంస్థ, గుంటూరు( వీ ఎన్ కే వార్త ) :** గుంటూరు నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తూ ఆర్థిక అక్రమాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన 192 వార్డ్ సచివాలయం వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ఎ.పవన్ కుమార్ ను సస్పెండ్ చేశామని నగర కమిషనర్ కె.మయూర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పవన్ కుమార్ సచివాలయం పరిధిలో ఆస్తి పన్ను, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్,ఎల్ఆర్ఎస్ ఛార్జీల పేరుతో ప్రజల నుండి భారీ మొత్తంలో నగదు వసూలు చేసి, ఆ సొమ్మును కార్పొరేషన్ ఖాతాలో జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నట్లు విచారణలో తేలిందన్నారు. అంతేకాకుండా, తక్కువ మొత్తానికి నకిలీ రశీదులు సృష్టించి ప్రజలను, ప్రభుత్వాన్ని మోసగించినట్లు నిర్ధారణ కావడంతో, ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రూల్స్, 1991 ప్రకారం తక్షణమే సస్పెన్షన్ విధిస్తున్నట్లు పేర్కొన్నారు. పవన్ కుమార్ పై పోలీసు కేసు కూడా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం లేదా విధి నిర్వహణలో అవినీతికి పాల్పడటం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిపై మరింత కఠినమైన క్రమశిక్షణా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ పన్నులు, ఇతర మున్సిపల్ రుసుములనుచెల్లించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పౌరులు తమ చెల్లింపులను నేరుగా నిర్దేశించిన జిఎంసి క్యాష్ కౌంటర్లలో లేదా అధికారిక వెబ్‌సైట్ CDMA.AP.IN ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే చెల్లించి, కంప్యూటర్ జనరేటెడ్ రశీదును తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. ఎవరైనా వ్యక్తిగతంగా నగదు అడిగితే నమ్మవద్దని, పారదర్శకమైన సేవల కోసం అధికారిక మార్గాలనే ఎంచుకోవాలని ప్రజలకు సూచించారు.


# పన్ను వసూళ్లకు యుద్ధప్రాతిపదిక యాక్షన్ ప్లాన్





**నగర పాలక సంస్థ, గుంటూరు(వి. ఎన్. కె. వార్త ) :** గుంటూరు నగరపాలక సంస్థకు బకాయి ఉన్న పన్ను వసూళ్లకు యుద్ధప్రాతిపదిక యాక్షన్ ప్లాన్ మేరకు వెళ్లాలని, మేజర్ డిఫాల్టర్లకు రెడ్ నోటీసులు జారీ చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులతో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత రోజువారీ వసూళ్లు చేయాల్సిన లక్ష్యంపై సమీక్షించి, పన్ను వసూళ్లలో పురోగతి లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసి, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా చేయాల్సిన పన్ను వసూళ్లలో పురోగతి లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. మేజర్ డిఫాల్టర్లకు రెడ్ నోటీసులు జారీ, ట్యాప్, డ్రైనేజి, ఎస్సెన్షియల్ సర్వీస్ ల తొలగింపుకు, కమర్షియల్ సంస్థలు అయితే సీజ్ చేయడానికి డిప్యూటీ కమిషనర్లు భాధ్యత తీసుకోవాలని, టాప్ 2 వందల మంది డిఫాల్టర్ల నుండి పన్ను వసూళ్లపై రోజువారీ యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఇవ్వాలన్నారు. మార్చి నెల సగం రోజుల్లోకి వచ్చినా, ఆస్తి, ఖాళీ స్థల పన్నులు, ట్యాప్ చార్జీలు, మీటర్ల చార్జీలు వసూళ్లలో అలసత్వం వీడకుంటే ఎలా అని ప్రశ్నించారు. బకాయిదారులకు పన్ను చెల్లింపుపై జిఎంసి నుండి ఇప్పటికే మెసేజ్‌లు పంపామని, నోటీసులు, స్లిప్స్ ఇచ్చామని, అయినా స్పందించకుంటే ట్యాప్, డ్రైనేజి కనెక్షన్ లు డిస్ కనెక్షన్ చేయడంపై ఆర్ఐలు మరింత చొరవ చూపాలన్నారు. రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు తమ పరిధిలోని అడ్మిన్ కార్యదర్శులు పన్ను వసూళ్లలో నూరు శాతం ఉండేలా భాధ్యత తీసుకోవాలన్నారు. నీటి మీటర్ల చార్జీల వసూళ్ళలో బాగా లోపం ఉందన్నారు. పన్నువసూళ్లపై ఎంత మంది బకాయిదారులను కలిసింది రోజువారీ నివేదిక తమకి అందించాలని ఆదేశించారు. బకాయిలు చెల్లించని కమర్షియల్ సంస్థలు, షాప్ లను సీజ్ చేయాలని ఆదేశించారు. పన్నుని పురమిత్ర యాప్ లేదా ఆన్ లైన్‌లో www.cdma.ap.gov.in వెబ్సైట్ ద్వారా కూడా చెల్లించవచ్చని బకాయిదారులకు తెలియచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, శ్రీనివాస్, జి.సాంబశివరావు, రెవెన్యూ అధికారులు రవికిరణ్ రెడ్డి, మదన్ గోపాల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా వార్తలు



# నేడు అన్నదాత సుఖీభవ 3.0 సాయం

## కర్షకులకు కూటమి ప్రభుత్వ ఉగాది కానుక

## 46.85 లక్షల మందికి రూ.6 వేల చొప్పున జమ చేయనున్న ప్రభుత్వం

## కృష్ణాజిల్లా, సూరంపల్లి కార్యక్రమంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, మార్చి 12 (వీ.ఎన్.కె. వార్త) : ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం రైతన్నలకు 'అన్నదాత సుఖీభవ' నిధులు జమ చేయనుంది. 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 3.0'లో భాగంగా రైతులకు శుక్రవారం ఆర్థిక సాయాన్ని విడుదల చేయనుంది. మూడవ విడతగా 46.85 లక్షల మందికి కేంద్ర, రాష్ట్ర వాటా కలిపి ఒక్కో రైతు అకౌంట్‌లో రూ.6,000 జమ చేయనుంది. మూడో విడతగా రూ.2,676 కోట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నాయి. ఇందులో రాష్ట్ర వాటా రూ.1,874 కోట్లు. ఇప్పటికే రెండు విడతల కలిపి రూ.14 వేలను ప్రభుత్వం అందించింది. శుక్రవారం ఇచ్చే రూ.6 వేలతో కలిపి రైతులకు ఇచ్చిన హామీ ఏడాదికి రూ.20 వేల సాయం పూర్తవుతుంది. ఏడాదిలో రూ.8,985 కోట్ల సాయంఒక్కో రైతు కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందిస్తామని కూటమి సూపర్-6లో పేర్కొంది. కేంద్రం పీఎం కిసాన్ కింద రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 కలిపి మూడు విడతల్లో ప్రతీ రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు 2025 ఆగస్ట్ 2న మొదటి విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,174 కోట్లు, నవంబర్ 19న రెండవ విడతగా రూ.7 వేల చొప్పున రూ.3,135 కోట్లు కలిపి రూ.6,309 కోట్లు రైతులకు అందించింది. రేపు మూడో విడతలో రూ.6 వేల చొప్పున 46.85 లక్షల మందికి రూ.2,676 కోట్లు ఇవ్వనుంది. ఒక్క ఏడాదిలోనే రైతు సోదరులకు కూటమి ప్రభుత్వం రూ.8,985 కోట్లు అందించినట్లు అవుతుంది. ఇందులో రాష్ట్ర వాటా రూ.6,560 కోట్లు కాగా, కేంద్రం వాటా రూ.2,425 కోట్లు.

**సూరంపల్లి నుంచి నిధులు విడుదల చేయనున్న సీఎం**

అన్నదాత సుఖీభవ 3.0 నిధులు విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం, సూరంపల్లిలో శుక్రవారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.20 గంటలకు సీఎం సూరంపల్లికి చేరుకుంటారు. 4.25 గంటల నుంచి 4.55 గంటల వరకు రైతు సోదరులతో ముఖాముఖి అవుతారు. 05.00 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తారు.

# ఎయిర్ ఫోర్స్‌లో చేరండి... అద్భుత భవిష్యత్తుకు పునాది వేయండి







## 15న తెలంగాణ రాష్ట్ర పురుష అభ్యర్థులకు

## ఉదయం 4 గంటల నుండి ప్రాంగణంలో ప్రవేశానికి అనుమతి

గుంటూరు, మార్చి 12(వి. ఎన్. కె. వార్త ): నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగంలో నిర్వహిస్తున్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీకి అనూహ్య స్పందన లభించిందని సెంట్రల్ ఎయిర్ మెన్ సెలెక్షన్ బోర్డు ప్రెసిడెంట్ (న్యూ ఢిల్లీ) గ్రూప్ కెప్టెన్ నవీన్ కుమార్ చబ్బా అన్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో చేరండి, అద్భుతమైన భవిష్యత్తుకు పునాది వేయండి అని యువతకు పిలుపునిచ్చారు. నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో సి.ఎ.ఎస్.బి ప్రెసిడెంట్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ వివరాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మహిళ, పురుష యువతకు ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీకి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, విశ్వవిద్యాలయం, పోలీస్ శాఖ మంచి సహాయ సహకారాలు అందించిందని అన్నారు.హైదరాబాద్ ఎయిర్ ఫోర్స్ రిక్రూటింగ్ అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మహిళ, పురుష అభ్యర్థులకు నిర్దేశించిన వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అభ్యర్థులకు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ అవకాశం కల్పించడం జరిగిందని చెప్పారు. నేరుగా ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీలో అర్హతగల అభ్యర్థులు పాల్గొనవచ్చున్నారు. 7 వేల మంది ఆంధ్ర ప్రదేశ్ పురుష అభ్యర్థులు హాజరు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పురుష అభ్యర్థులకు మార్చి 12న నిర్వహించిన ఓపెన్ ర్యాలీకి ఏడు వేల మంది హాజరు అయ్యారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మహిళా అభ్యర్థులు వెయ్యి మంది హాజరు అయ్యారని వివరించారు. పురుష అభ్యర్థులు 11వ తేదీ రాత్రి నుండే రావడం ప్రారంభించారని, అన్ని ఏర్పాట్లు చేసామని వివరించారు.తెలంగాణ పురుష అభ్యర్థులకు మార్చి 15న ఓపెన్ ర్యాలీ జరుగుతుందన్నారు. గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. 2005 జూలై 2 నుండి 2009 జనవరి 2వ తేదీ మధ్య జన్మించిన అవివాహిత పురుష అభ్యర్థులు అర్హులన్నారు. కనీస ఎత్తు 152 సెం.మీ. (స్త్రీ, పురుషులు), ఇంటర్మీడియట్ (10+2) లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత లేదా 3 సంవత్సరాల డిప్లొమా ఇంజనీరింగ్ లేదా 2 సంవత్సరాల ఒకేషనల్ కోర్సు ఉత్తీర్ణత కలిగిన విద్యార్హత ఉండాలన్నారు. మొత్తం మార్కుల్లో 50 శాతం, ఇంగ్లీషులో 50 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.

1.6 కిలో మీటర్ల పరుగు పోటీ, భౌతిక, శారీరక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రాత పరీక్ష ఉంటుందని చెప్పారు. రాత పరీక్షకు ప్రశ్న పత్రం ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఉంటుందని, ఒక తప్పు జవాబుకు పావు మార్కు తీసివేయడం జరుగుతుందని చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, నేరుగా ర్యాలీ కీ హాజరు కావచ్చని తెలిపారు. ఒరిజినల్ లేదా డిజీలాకర్ ద్వారా ధృవపరిచిన విద్యార్హత సర్టిఫికేట్లు (10, 12 పాసైన సర్టిఫికేట్లు లేదా తత్సమాన విద్యార్హత సర్టిఫికేట్లు), నివాస ధృవీకరణ (డొమిసైల్ సర్టిఫికేట్), ఎన్.సి.సి సర్టిఫికెట్ (ఒక వేళ ఉంటే), ఆధార్ కార్డ్, ఈ-మెయిల్ ఐడి, మొబైల్ నంబర్, ఇటీవలి తీసుకున్న 10 కాపీలు పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటోలు, ప్రతి సర్టిఫికెట్ కు సంబంధించిన 6 జిరాక్స్ కాపీలు తీసుకురావాలని వివరించారు.

**ఉదయం 4 గంటల నుండే అనుమతి...**

**ఉదయం 10 గంటల తర్వాత ప్రవేశానికి అనుమతి లేదు**

తెలంగాణ పురుష అభ్యర్థులు మార్చి 15వ తేదీ ఉదయం 6 గంటల నుండి10 గంటలు వరకు నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో హాజరు కావాలని కోరారు. ఉదయం 4 గంటలకు వచ్చినా అనుమతి ఉంటుందని, ఉదయం 10 గంటల తర్వాత ప్రవేశానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఆర్.టి.సి బస్సులను విజయవాడ, గుంటూరుల నుండి నడుపుతోందని ఆయన చెప్పారు. అభ్యర్థులు అభ్యర్థులు మధ్యవర్తులను నమ్మి మోసపోరాదని కోరారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు.

# బాపట్ల జిల్లా వార్తలు



## ప్రథమ స్థానంలో ఉంచుతాం.

**బాపట్ల, వినుకొండ వార్త :** అవయవ దానం విషయంలో రాష్ట్రంలో బాపట్ల జిల్లా 16వ స్థానంలో ఉందని దీనిని ప్రథమ స్థానంలో ఉంచడానికి జిల్లా అవయవదాన సంఘం ప్రయత్నిస్తున్నదని సంఘ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ కే సిద్ధార్థ చెప్పారు. గురువారం ఆస్పత్రిలో అవయవ దాన నమోదు, అవగాహన శిబిరానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1378 రిజిస్ట్రేషన్ లతో వైజాగ్ జిల్లా ప్రథమ స్థానంలో ఉండగా బాపట్ల జిల్లాలో కేవలం 68 రిజిస్ట్రేషన్లు జరిగాయని వివరించారు. సంఘ కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ దేశం మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ 11వ స్థానంలో ఉందని చెప్పారు. మహారాష్ట్ర మొదటి స్థానంలో నిలిచిందని వివరించారు. ఈ అవయవదాన శిబిరంలో జిల్లా వ్యాప్తంగా అనేక మంది స్వచ్ఛందంగా వచ్చి తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు విశ్రాంత అధ్యాపకులు జి శాంతారామ్, డాక్టర్ విష్ణు శంకర్, జనవిజ్ఞాన వేదిక నాయకులు వై భాస్కరరావు,ఆదినారాయణ,అనిల్ కుమార్, బాలజీ రెడ్డి, పొన్నపల్లి నాగమణి, శ్రీకాంత్,శివయ్య, సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు అవుట్ పేషెంట్లకు డాక్టర్ సిద్ధార్థ, డాక్టర్ సాయిబాబులు అవయవ దానం పై అవగాహన కల్పించారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కర్లపాలెం(వి.ఎన్.కే వార్త) :** కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో గురువారం ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ మల్లెల ఆదాము మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కాగిత బుల్లియ వైసీపీ పార్టీ నాయకులు ధర్మేంద్ర అర్జున్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆధ్వర్యంలో బాపట్ల నియోజ కవర్గంలో వైసీపీ పార్టీ మరింతగా బలపడుతుందని కచ్చితంగా రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అన్నారు.

## చోడి పాలెంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**పిట్టలవానిపాలెం(వి.ఎన్.కే వార్త) :** పిట్టలవానిపాలెం మండలం చోడి పాలెం గ్రామంలో వైఎస్ఆర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆదేశాల మేరకు గ్రామంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు ఉయ్యూరు లీల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అయిన చిరసాల శ్రీనివాసరెడ్డి, తమ్మ సుబ్బారెడ్డి, గ్రామ ఎస్ ఈ సెల్ గ్రామ కన్వీనర్ పల్లేక సురేష్, కమిటీ సభ్యులు యువకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది. కిషోర్ రెడ్డి, చెరసాని బసవ పున్నారెడ్డి, మున్నంగి కృష్ణారెడ్డి, శివారెడ్డి, మోదుగుల రామకోటిరెడ్డి, మర్రెడ్డి రామకోటి రెడ్డి, గ్రామ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తుమాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పిఎం కిసాన్ నిధులు విడుదల



**చెరుకుపల్లి (వీఎన్కే వార్త ) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులను విడుదల చేస్తుందని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కావూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద పీఎం కిసాన్ నిధులు విడుదల కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంపులు మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ ఆయన సోదరుడు అనగాని శివప్రసాద్ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం రేపల్లె నియోజకవర్గం స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని రైతులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# సూర్యలంకను గోవా తరహాలో తీర్చిదిద్దుతాం..

**కలెక్టర్ల సదస్సులో సీఎంకు వినోద్ కుమార్ నివేదిక**

**బాపట్ల బీచ్ అభివృద్ధిపై పీపీటీ ద్వారా వివరించిన జిల్లా కలెక్టర్**

**మరో గోవాను చేస్తావా?.. నీపై నమ్మకం ఉంది!”..**

**కలెక్టర్‌ను ప్రశంసించిన సీఎం చంద్రబాబు**

**బీచ్ షాక్స్, పర్యాటక వసతులతో అక్టోబర్ నాటికి సరికొత్తగా సూర్యలంక**



బాపట్ల వినుకొండ వార్త :- సూర్యలంక బీచ్‌ను గోవా బీచ్ మాదిరిగా అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళిక రూపొందించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సు రెండో రోజైన గురువారం బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్ అభివృద్ధిపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా బీచ్ అభివృద్ధిపై రూపొందించిన ప్రణాళిక నివేదికను కలెక్టర్ ముఖ్యమంత్రికి అందజేశారు. లంచ్ విరామ సమయంలో గోవా పర్యటనలో చేసిన అధ్యయనంపై సిద్ధం చేసిన రిపోర్టును, సూర్యలంక బీచ్‌లో అమలు చేయనున్న అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా ముఖ్యమంత్రికి వివరించారు.


దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి బాపట్లను మరో గోవా బీచ్‌గా అభివృద్ధి చేయగలమా అని కలెక్టర్‌ను ప్రశ్నిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ సమగ్రంగా వివరించగా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. బీచ్ షాక్స్ ఏర్పాటుకు సంబంధించిన పాలసీకి తుది ఆమోదం లభిస్తే వేగంగా అభివృద్ధి చర్యలు చేపట్టవచ్చని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వివరించారు. ఈ అంశంపై మూడు రోజులపాటు అధికారుల బృందం గోవాలో పర్యటించి అక్కడి విధానాలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఆ అధ్యయనం ఆధారంగా సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేశామనిచెప్పారు. ముఖ్యమంత్రి విజన్‌కు అనుగుణంగా ఈ ప్రణాళిక రూపొందించామని, దీని ద్వారా బాపట్ల బీచ్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. వర్షాకాలం రాకముందే ఈ నూతన విధానాన్ని అమల్లోకి తీసుకొస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని వివరించారు. నూతన విధానం అమల్లోకి వస్తే సూర్యలంక బీచ్‌కు ప్రాచుర్యం పెరిగి పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికను వివరించి, కొన్ని సాంకేతిక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ సహకారం కోరారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మేలు జాతి లేగ దూడల అందాల పోటీలు



**చెరుకుపల్లి. ( వి ఎన్ కే వార్త ) :** రానున్న రోజుల్లో పశువుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని పశువులను పెంచే కార్యక్రమంలో భాగంగా లేగ దూడల అందాల పోటీలు నిర్వహించడం జరుగుతుందని రేపల్లె ఏడి బెల్లంకొండ నాంచారయ్య అన్నారు. గురువారం బలుసులపాలెం పంచాయతీ పరిధిలోని మెట్ట గౌడ పాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేలు జాతి లేగ దూడల ప్రదర్శన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొంగునూరు మేలురకు జాతి పశువులను పెంచడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు.

తదోర పశువుల సంఖ్య తగ్గినప్పటికీ ఉత్పత్తి పెరుగుతుందన్నారు. లేగ దూడల అందాల పోటీల్లో సుమారు 42 దూడలు ఈ ప్రదర్శనలో పాల్గొనడం జరిగిందన్నారు. వీటిలో మూడు దూడలను ఎంపిక చేయటం జరిగిందన్నారు. మొదటి బహుమతి పిట్టు మణికంఠ రెడ్డి రెండవ బహుమతి షేక్ అజిముల్లా మూడో బహుమతి మల్లెల శ్రీకాంత్ లకు లభించిందన్నారు. వీరికి గ్రామ సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి చేతుల మీదగా బహుమతులు అందజేశారు. అదేవిధంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహ బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొనకాల రవికిరణ్ పేరం శంకర్ డాక్టర్ రంజిత డాక్టర్ జోష్న డాక్టర్ హిమప్రియ డాక్టర్ కరిముల్లా ఎల్ ఎస్ ఏ పిట్టు శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ మాధవి సచివాలయ వెటర్నరీ సిబ్బంది షేక్ నాగుల్ షరీఫ్ ఏ హెచ్ ఏ అంకిత పంచాయతీ కార్యదర్శి జానకి రామయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధితో పేద కుటుంబానికి ఆసరా

**మహిళ వైద్యానికి రూ.1.45 లక్షల ఎల్ వో సి అందజేత**

**మార్టూరు వినుకొండ వార్త :** ఆర్థిక ఇబ్బందులతో శస్త్రచికిత్స చేయించుకోలేని పేద మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య సహాయం అందేలా చేసి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తన మానవీయతను మరోసారి చాటుకున్నారు. మార్టూరు మండలం ఇసుక దర్శి గ్రామానికి చెందిన షేక్ మీరా మొషినికి శస్త్రచికిత్స నిమిత్తం రూ.1,45,663లను ఎల్‌వోసీ (రాజ) ద్వారా మంజూరు చేయించారు. షేక్ మీరా మొషినికి గర్భసంచి పైభాగంలో కడుపులో గడ్డ ఏర్పడి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో చికిత్స కోసం ఆమె చిలకలూరిపేటలోని వరలక్ష్మి ఆసుపత్రిని ఆశ్రయించగా, పరీక్షించిన వైద్యులు శస్త్రచికిత్స అవసరమని సూచించారు. అయితే పేద కుటుంబానికి చెందిన వీరి ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో చికిత్స ఖర్చులు భరించడం కష్టసాధ్యంగా మారింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఆశ్రయించి తమ సమస్యను వివరించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రక్షణ నిధి నుంచి ఎల్‌వోసీ ద్వారా రూ.1,45,663 మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు. కష్టసమయంలో స్పందించి వైద్య సహాయం అందించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధే ప్రధమ లక్ష్యం



**చీరాల: వినుకొండ వార్త :** నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి పరిష్కరిస్తోందన్నారు. గురువారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో చర్చలు జరుపుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కౌన్సిలర్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో కమిటీగా ఏర్పడి ప్రజా సమస్యలను కలిసి పరిష్కరించుకుందామని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిపై పలు విషయాలను చర్చించారు. ఈ నేపథ్యంలో ముందుగా మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మున్సిపల్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.70 కోట్ల 66 లక్షల వ్యయంతో బడ్జెట్‌ను ప్రతిపాదించగా, అంచనా ఖర్చు రూ.69 కోట్ల 72 లక్షలుగా పరిగణించారు. చైర్మన్ ప్రతిపాదనను వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య ఆమోదించారు. అనంతరం జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో అజెండాలోని మొత్తం 118 అంశాలను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. మొత్తానికి కౌన్సిల్ సమావేశం ఎలాంటి వాదనలకు తెరతీయకుండా ప్రశాంతంగా ముగిసింది.

## చీరాల సబ్ డివిజన్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్

**బాపట్ల బ్యూరో వినుకొండ వార్త:** నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్‌లు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఎండి.మోయిన్ సూచనలతో బుధవారం సాయంత్రం చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చీరాల 1 టౌన్, 2 టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఏకకాలంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 34 అనుమానిత వాహనాలను పోలీస్ అధికారులు సీజ్ చేశారు. వాటిలో 28 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు ఉన్నాయి. అనంతరం పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి స్థానిక ప్రజలకు, యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు.

# సీఎం సహాయనిధితో పేదల జీవితాల్లో వెలుగులు

**ఎమ్మెల్యే ఏలూరి సిఫారసుతో రూ.2.05 లక్షల ఎల్‌ఓసి ....**

**మార్టూరులో ముస్లిం పేద కుటుంబానికి అండగా సాంబన్న....**



**మార్టూరు, వినుకొండ వార్త :** పేద కుటుంబానికి చెందిన ముస్లిం మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఆశాకిరణంగా మారింది. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసుతో మార్టూరుకు చెందిన షేక్ సైదాభీకి రూ.2,05,387 వైద్య సహాయం మంజూరైంది. దీంతో ఆ కుటుంబంలో కొత్త ఆశలు చిగురించాయి. సైదాభీ భర్త షేక్ మహ్మద్ రఫీ మార్టూరులో చిన్న చిల్లర దుకాణం నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. పేద కుటుంబానికి చెందిన వీరు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సైదాభీ గత పదేళ్లుగా నడుము వెన్నుపూస వంకర సమస్యతో బాధపడుతున్నారు. ఇటీవల సమస్య తీవ్రతరమై మంచానికే పరిమితమయ్యారు. మెరుగైన చికిత్స కోసం గుంటూరులోని మల్లిక స్పైన్ హాస్పిటల్‌లో ఆమెను చేర్పించారు. అయితే చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితి రావడంతో కుటుంబ సభ్యులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఆశ్రయించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి వెంటనే స్పందించి క్యాంపు కార్యాలయ ప్రతినిధులను ఆదేశించి మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి లేఖ రాశారు. ఆ వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,05,387 వైద్య సహాయం మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు మంజూరైన చెక్కును తెలుగుదేశం పార్టీ నేతలు, క్యాంపు కార్యాలయ ప్రతినిధులు ఆ కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**10 ఏళ్లుగా నొప్పితో పోరాటం...** మార్టూరుకు చెందిన షేక్ సైదాభీ గత పదేళ్లుగా నడుము వెన్నుపూస వంకర సమస్యతో బాధపడుతున్నారు. ఇటీవల పరిస్థితి విషమించడంతో మంచానికే పరిమితమయ్యారు.

**చికిత్సకు అండగా సీఎంఆర్....** చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితిలో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరిని ఆశ్రయించగా, సీఎం సహాయనిధి ద్వారా రూ.2,05,387 మంజూరయ్యేలా సిఫార్సు చేశారు. చిల్లర దుకాణమే కుటుంబానికి ఆధారం.... బాధితురాలి భర్త షేక్ మహ్మద్ రఫీ చిన్న చిల్లర దుకాణం నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల మధ్య ఈ సహాయం కుటుంబానికి పెద్ద ఊరటనిచ్చింది.

# చదువుతోపాటు దేహదారుఢ్యాన్ని పెంచుకోవాలి





**వినుకొండ వి ఎన్ కే వార్త :** స్థానిక జడ్పీ హైస్కూల్ ఎస్ఎస్పి కాలనీలో క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమము జరిగినదని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. వీరప్పయ్య తెలిపారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆర్ రాధాకృష్ణమూర్తి, మాట్లాడుతూ వినుకొండ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త యోండ్లూరి సత్యనారాయణ పాఠశాల విద్యార్థులకు 30 వేల రూపాయలు విలువచేసే 60 జతల క్రీడా దుస్తులను పాఠశాలకు బహుకరించారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ అయినటువంటి ప్రభాకర్, విను కొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బ్రహ్మయ్య, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కోటేశ్వరరావు, పాల్గొని క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందించారు. ఈ సందర్భంగా దాతైన యోండ్లూరి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని దేహదా రుఢ్యాన్ని పెంచుకోవాలని, ఎవరైతే శారీరకంగా, దృఢంగా ఉంటారో వారు మానసి కంగా దృఢంగా ఉండి చక్కగా చదువుల్లో కూడా రాణిస్తారని అన్నారు. తన మిత్రుడైన ఫిజికల్ డైరెక్టర్ రాధాకృష్ణమూర్తి పాఠశాలకు క్రీడా దుస్తులు అవసరము ఉన్నదని నా దృష్టికి తెచ్చారు అందువలన నేను పాఠశాల విద్యార్థులకు ఈ క్రీడా దుస్తులను బహుకరించటం జరిగినదని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ఒక గంటసేపు మైదానంలో గడపాలని అప్పుడే వారు ఆరో గ్యంగా ఉంటారని తెలిపారు. రూరల్ సీఐ బ్రహ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా ఈ యొక్క పాఠశాలలోని క్రీడా మైదానాన్ని ఈరో జు ఇచ్చే ఈ క్రీడా దుస్తులను వినియోగించుకొని భవిష్యత్తులో చక్కగా రాష్ట్ర, జాతీయ, పోటీలలో రాణించాలని విద్యార్థులకు ఉద్బోధించారు తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరప్పయ్య, మాట్లాడుతూ ఇప్పుడే అప్గ్రేడ్ అయిన ఈ పాఠశాలకు మౌలిక సదుపాయాలు కొరత ఉన్నదని మేము దాతల దృష్టికి తీసుకొని వెళ్లిన వెంటనే దాతలు స్పందించి మా పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని అందులో భాగంగానే ఈరోజు మా విద్యార్థులకు ఈ క్రీడా దుస్తులను అందించినటువంటి దాతైన ఎండ్లూరి సత్యనారాయణ కి పాఠశాల తరఫున ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హర్ష స్కూల్లో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 -26 అవగాహన సదస్సు



**వినుకొండ వి ఎన్ కే వార్త :** స్థానిక తిమ్మాయపాలెం రోడ్ లో గల హర్ష స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ కమిషనర్ కే శివరాం ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ ముఖ్య ఉద్దేశం దేశవ్యాప్తంగా ఉన్న చిన్న సాయి పట్టణాల నుండి పెద్ద స్థాయి నగరాల వరకు స్వచ్ఛత ప్రమాణాలు పాటిస్తూ స్వచ్ఛతను మెరుగుపరిచి 2025- 26 లో ఉత్తమ ర్యాంక్ పొందేందుకు అందరూ కృషి చేయాలని కమిషనర్ కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని 2016లో భారత జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ ప్రధాన అంశాలైన తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలను వేరు చేయటం, వాటి నిర్వహణ వల్ల కలిగే ప్రయోజనాలు వారు వివరించారు. తడి చెత్తతో ఓం కంపోస్ట్, వినుకొండ పురపాలక సంఘం పరిధిలో వానపాముల సహాయంతో వర్మీ కంపోస్ట్ ఏ విధంగా తయారు చేస్తున్నారో ఈ సందర్భంగా విద్యార్థులకు వారు అవగాహన కల్పించారు. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే అనర్థాలను వచ్చే ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు తెలిపారు. రోడ్లపై, మురికి నీటి కాలువలలో, ఖాళీ ప్రదేశాల్లో చెత్త పడేయకుండా విజువల్ క్లీన్ వినుకొండను సాధించేందుకు అందరూ సహకరించాలని వారు ఈ సందర్భంగా కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ హర్ష స్కూల్ డైరెక్టర్ పోకూరి శ్రీనివాసరావు శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా మన మహిళ - మన ఆత్మగౌరవం కార్యక్రమం




**పల్నాడు జిల్లా బ్యూరో, నరసరావుపేట మార్చి12, వి.ఎన్.కె. వార్త :** పల్నాడు జిల్లా నరసరావుపేటలో సమాజానికి సేవలందిస్తూ గ్రామాలు, పట్టణ వీధులు, కాలువలను శుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య మహిళా కార్మికులను గౌరవిస్తూ గురువారం బీజేపీ పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మేళం మధుబాబు ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్, పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ సూచనల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "మన మహిళ - మన ఆత్మగౌరవం" కార్యక్రమం స్థానిక మున్సిపల్ గెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి నాయకులు మహిళా శానిటరి ఇన్స్పెక్టర్ రమాదేవిని, పారిశుధ్య కార్మికులను పూలతో నమస్కరించి, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. పారిశుధ్య మహిళా కార్మికులు 140 మందికి చీరలు పంపిణీ చేసి, స్వచ్ఛభారత్ మెమొంటో అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా మహిళలను గౌరవిస్తూ పారిశుధ్య కార్మికులకు సన్మానించి మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్య రక్షణ కోసం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో గొప్పవని వారు తెలిపారు.

సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే పట్టణాలు పరిశుభ్రంగా ఉండాలి, ఆ పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న కార్మికులు నిజమైన సేవకులని అయన పేర్కొన్నారు. పారిశుధ్య మహిళా కార్మికులు తమ కుటుంబాలను పోషించుకుంటూ సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమని అయన కొనియాడారు. ముఖ్యంగా కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు ఫ్రంట్ లైన్ వారియర్స్ గా నిలబడి సమాజ సేవ చేశారని అయన గుర్తుచేశారు. వారి కష్టాన్ని గుర్తించి చిన్నపాటి గౌరవ సూచకంగా చీరలను అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి తాము అండగా ఉంటామని ఆయన తెలిపారు. పల్నాడు జిల్లా మోర్చా అధ్యక్షులు మేళం మధుబాబు మాట్లాడుతూ స్థానికంగా పారిశుధ్య సేవలందిస్తున్న మహిళా కార్మికుల సేవలను గుర్తిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వారికి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. ఎండ, వాన తేడా లేకుండా ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశికుమార్, జాతీయ కౌన్సిల్ నెంబర్ వల్లెపు కృపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరంకుశం శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏనుముల నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు గోడవర్తి సుజాత, జిల్లా కార్యదర్శి కలవకుంట జాన్ బాబు, ముట్లూరి భాస్కరరావు మంద రామారావు, నేలపాటి జయకుమార్, వెంకట్, మేళం నిర్మలా, శానిటైజర్ ఇన్స్పెక్టర్ పి రమాదేవి, సెక్రెటరీ విజయ్, మేస్త్రి దానియేలు పరిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చేసింది వైసీపీ ప్రభుత్వం మాత్రమే





### నంబూరు శంకరరావు మాజీ ఎమ్మెల్యే

### ఛాలెంజ్ చేస్తున్న గత ఐదు సంవత్సరాలలో నేను చేసిన అభివృద్ధి ఎవరు చేయలేదు

### మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట వినుకొండ వార్త : గత ఐదు సంవత్సరాల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోనే రాష్ట్రం ఎక్కువ అభివృద్ధి జరిగిందని పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. గురువారం అచ్చంపేట మండలం లో ఏర్పాటు చేసిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో, పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాల్గొని ముందుగా వై యస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పించి అనంతరం వేడుకల్లో ఏర్పాటు కేక్ కట్ చేసి నాయకులు, అభిమానులతో ఆనందాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు అందరికి 16 వ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. రాష్టంలో కానీ పెదకూరపాడు నియోజకవర్గంలో కాని అభివృద్ధి జరిగింది అంటే అది ఒక్క వై యస్ ఆర్ సీపీ ప్రభుత్వంలో మాత్రమేనని అన్నారు. గతంలో పరిపాలించిన కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ లు పెదకూరపాడు నియోజకవర్గం లో ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. గతలో వై యస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో, పెదకూరపాడు నియోజకవర్గం లో గ్రామ సచివాలయలు, హాస్పిటల్స్, లింక్ రోడ్లు, సీసీ రోడ్లు, పెదకూరపాడు నియోజకవర్గం ప్రజల చిరకాల కోరిక అమరావతి బెల్లంకొండ రోడ్డు మంజూరు చేయించి, 50% రోడ్డు పనులు చేయడం లాంటి ఎంతో అభివృద్ధి చేసా అని అన్నారు. అనంతరం పెదకూరపాడు వై యస్ ఆర్ సీపీ నియోజకవర్గం పరిశీలకులు యెనుముల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ మన పార్టీ జండా భుజాన మోస్తున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, 2029 ఎలక్షన్ లో మరింత ఉత్సాహం తో పని చేసి మళ్ళీ మన ప్రభుత్వం వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు తుమ్మా సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలకా చంద్రయ్య నెల్లూరు చంద్రబాబు ఎస్కే బీరువాలు జానీ ఎంపీపీ కృష్ణ నాయక్ కమల్ సైదా గంగసాని బాబు అచ్చంపేట సర్పంచ్ వీరబాబు తాళ్ళచెరువు గ్రామ సర్పంచ్ కిక్కిరి అల్లారెడ్డి సాయి రెడ్డి ఎస్సీ నాయకుడు సందిపోగు పున్నారావు షేక్ నాగులు ఎస్కే సుభాని ఎక్కిరాల మురళి వివిధ గ్రామాల నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్తలు



## జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది పరీక్షలపై అవగాహన

### విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రి అందజేత

**వినుకొండ వి ఎన్ కె వార్త :** వినుకొండ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ప్రక్కన గల బాలికల వసతి గృహమునందు జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థినులకు పదవ తరగతి పరీక్షలు వ్రాయుట గురించి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వినుకొండ కోర్టులో ఏజీపీగా విధులు నిర్వహిస్తున్న ముప్పాళ్ళ జ్ఞానేశ్వర రావు, ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యా ర్థినులు ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు చక్కగా చదువుకొని పరీక్షలు తాము చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఏ జి పి జ్ఞానేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు కదురు అరుణ్ ప్రదీప్ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జై భీమ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ముట్లూరి ఎలీషా బాబు, అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నేలపట్ల అశోక్ బాబు, పఠాన్ అస్మతుల్లా ఖాన్, సామాజిక కార్యకర్త పి. శ్యామ్,, వసతి గృహ సంరక్షకురాలు రేణుక, పాల్గొన్నారు. అనంతరం విద్యార్ధినిలకు పరీక్షా సామగ్రి అందజేసినారు.

## నేడు అన్నదాత సుఖీభవ

### పి ఎం కిసాన్ పథకాల మూడవ విడత నగదు రైతుల ఖాతాలో జమ

**అచ్చంపేట ( వి. ఎన్. కే. వార్త) :** అన్నదాత సుఖీభవ - పి ఎం కిసాన్ పథకం 3వ విడత నగదు నేటి సాయంత్రం సంబధిత రైతుల ఖాతాలో జమ అవుతాయి. అచ్చంపేట మండలానికి సంబంధించి 9225 మంది రైతులకు 5కోట్ల 21లక్షల రూపాయలు జమ అవుతాయి అని మండల వ్యవసాయ అధికారి పి వెంకటేశ్వర్లు తెలియచేశారు. అలాగే నియోజక వర్గానికి సంబంధించిన కార్యక్రమం రేపు సాయంత్రం అచ్చంపేట మండల పరిషత్ ప్రాంగణంలో జరుగుతుంది కనుక ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ హాజరు అవుతారు కనుక ఈ కార్యక్రమానికి మండల రైతులు పెద్ద హాజరు కావాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అచ్చంపేట మండల వ్యవసాయ అధికారి పి వెంకటేశ్వర్లు తెలిపారు.

## యుద్ధం పేరుతో వినియోగదారులను దోపిడీ చేస్తున్న వ్యాపారస్తులు



**వినుకొండ వి ఎం కె వార్త :** యుద్ధం పేరుతో వినియోగదారుల్ని నిలువనా దోపిడీ చేస్తున్నారని, నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అందుతున్నాయి అని గ్యాస్ కిరాణా సరుకులు కొనలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరోనా సమయంలో మెడికల్ మాఫియా తో ఇప్పటికీ కోలుకోలేక పోతున్న ప్రజలు యుద్ధం పేరుతో మరోసారి నిత్యవసర వస్తువులు నిలువ దోపిడి కనబడుతుందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ పట్టణ కార్యదర్శి షేక్ ఫిరోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా, ఇరాన్, ఇజ్రాయిల్, యుద్ధం పేరుతో వ్యాపారస్తులు ధరలు పెంచి సామాన్యులను దోచుకుంటున్నారని ఆరోపించారు. గతంలో 105 రూపాయలు లభించే పామాయిల్ ప్రస్తుతం 115 అమ్ముతున్నారని కందిపప్పు కిలో 150 రూపాయలు నుంచి 200 రూపాయలు పెరిగిందని తెలిపారు ఉల్లిపాయలు చింతపండు బెల్లం కొబ్బరి వంటి అనేక నిత్యవసర వస్తువులు ధరలు కూడా పెంచారు. ఒకవైపు పనులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మరోవైపు సరుకు ధరలు పెంచడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు 1000 రూపాయలు తీసుకెళ్తే కనీసం 10 సరుకులు కూడా కొనలేని పరిస్థితి కనపడుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. తూనికలు, కొలతలు శాఖ, రెవెన్యూ అధికారులు, వెంటనే స్పందించి నిత్యవసర ధరలు దుకాణాలపై నిఘా పెట్టాలని అధిక ధరలకు సరుకులు విక్రయిస్తున్నారు అని అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే ప్రభుత్వ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామని ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఫిరోజ్ హెచ్చరించారు.

## 16న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

### సంయుక్త కలెక్టర్ సంజన సింహ

పల్నాడు జిల్లా బ్యూరో, నరసరావుపేట మార్చి 12, వి.ఎన్.కె. వార్త : ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో ఈ నెల 16 న మధ్యాహ్నం 4 గంటలకు కలెక్టరేట్‌లో ప్రపంచ వినియోగదారులు హక్కుల దినోత్సవాన్ని జరుపుతున్నట్లు సంయుక్త కలెక్టర్ సంజన సింహ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అధికారులు, ఫోరమ్ సభ్యులంతా హాజరుకావాలని జేసీ కోరారు..

## గుంటూరుకు చెందిన పద్మకు "ఇండియా ఆర్ట్స్2026" అవార్డు



**వి ఎన్ కె వార్త గుంటూరు :** కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిన ఇండియన్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ సొసైటీ ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో అందించే అవార్డులకు ఈ ఏడాది గుంటూరుకు చెందిన శాఖమూరు పద్మ ఎంపికయ్యారు. పెయింటింగ్స్ అండ్ క్లే క్రాఫ్ట్స్ విభాగంలో ప్రతిష్టాత్మకమైన "ఇండియా ఆర్ట్స్2026" అవార్డుకు ఆమెను ఎంపిక చేసినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం సంస్థ నిర్వాహకుల నుంచి పద్మకు అవార్డు ధ్రువీకరణ పత్రం అందజేశారు. 23 సైన్స్‌లో బి.ఎడ్ పట్టభద్రురాలైన పద్మ కొంతకాలం ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. అనంతరం పెయింటింగ్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్‌పై ఉన్న ఆసక్తితో వాటి బోధన వైపు మళ్లారు. ప్రస్తుతం 5 సంవత్సరాల వయసు ఉన్న చిన్నారుల నుంచి అన్ని వయసుల వారికీ వారి ఆసక్తికి అనుగుణంగా ఆర్ట్స్ శిక్షణ అందిస్తున్నారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా లాం ప్రాంతంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ఇన్‌స్ట్రక్టర్‌గా పద్మ పనిచేస్తున్నారు

## సీనియర్ టిడిపి కార్యకర్త ఆరోగ్య రావు మృతి



**క్రోసూరు వి ఎన్ కే వార్త :** క్రోసూరు మండలం ఎర్రబాలెం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త జిడుగు ఆరోగ్య రావు (61 ) అనారోగ్యం వల్ల గురువారం మృతి చెందారు. ఆయనకు భార్య కుమారుడు కుమార్తె కలరు. ఆయన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా, బూత్ కన్వీనర్ గా బూత్ ఏజెంట్గా పదవులు నిర్వహించి ఉన్నాడని క్రోసూరు మండల తెదేపా నాయకులు తెలిపారు. క్రియాశీలన సభ్యునిగా కొనసాగుతూ సాంస్కృతిక మండల అధ్యక్షునిగా టిడిపి తరఫున ఉన్నారని తెలిపారు. ఆయన మరణ వార్త తెలిసి పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ హైదరాబాద్ నుండి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామ నాయకులు ఏపూరి లక్ష్మీనారాయణ 5000 రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సదాశివరావు, ఏపూరి లక్ష్మీనారాయణ, అనుమల వెంకటరామిరెడ్డి, మొగల్ జాను, దుద్దుల యోహాను, కొమ్మినేని సతీష్, పగడాల రాజు, ఏపూరి గోవిందు, మేడిశెట్టి గంగాధర్ తదితరులు సంతాపం తెలియజేశారు.

## వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుట్టుమిషన్లు, పండ్ల బండ్లు పంపిణీ



**అచ్చంపేట వినుకొండ వార్త :** అచ్చంపేట మండలం అచ్చంపేటలో వైసీపీ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకర్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా మనం అందరం పనిచేయాలని ఆయన అన్నారు. 2029లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడటమే మన లక్ష్యం అని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు మహిళలకు రైతులకు విద్యార్థులకు వ్యాపారస్తులకు అందరికీ అండగా ఉండే ఒకే ఒక పార్టీ వైసీపీ పార్టీ ఆయన అన్నారు అచ్చంపేట మండల బిసి సెల్ అధ్యక్షుడు, మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె బీరువాలు జానీ, టౌన్ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె కమల్ సైదా ఆధ్వర్యంలో సుమారు 20 మంది మహిళలకు కుట్టు మిషన్లు పళ్ళ బళ్ళు పంపిణీ చేశారు. వైసీపీ పార్టీ బీసీ నాయకుడు అమ్మన్న ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు చిలకా చంద్రయ్య నెల్లూరు చంద్రబాబు గంగసాని బాబు సాయి రెడ్డి మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ అచ్చంపేట సర్పంచ్ వీరబాబు తాళ్ళచెరువు గ్రామ సర్పంచ్ అర్లా రెడ్డి పెదకూరపాడు నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు తుమ్మా సుధాకర్ రెడ్డి ఎస్సీ నాయకుడు సంధిపోగు పున్నారావు ఎస్ కె నాగులు వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు "ఏ" గ్రేడ్



**వినుకొండ వి ఎన్ కె వార్త :** వినుకొండ శాసన సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు "ఏ" గ్రేడ్ దక్కింది. రాష్ట్రంలోని శాసన సభ్యుల పనితీరు ఆధారంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే చేయించి, వచ్చిన నివేదికల ఆధారంగా గ్రేడ్లు ఇస్తూ మార్గనిర్దేశనం చేస్తున్నారు. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముందు వరుసలో నిలిచి "ఏ" గ్రేడ్ సాధించటం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి ప్రశంశలు అందుకున్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వినుకొండను అభివృద్ధి చేయాలని తపిస్తున్న జీవీ ఆంజనేయులుకు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినుకొండ పర్యటనకు రావటం, వెటర్నరీ కాలేజీ ఏర్పాటు చేస్తామని ప్రకటించటం మరింత ఊరటనిచ్చింది. ఇవేకాక ఇప్పటికే నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేసేదిశగా చంద్రబాబు నాయుడు భరోసా నివ్వటంతోపాటు, వినుకొండ పట్టణంలో 21 ఎకరాల స్థలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, వినుకొండకే తలమానికంగా తీర్చిదిద్దేందుకు సుమారు రూ.50కోట్ల నుండి 100 కోట్ల వరకు నిధులు ఇచ్చేందుకు చంద్రబాబు నాయుడు అంగీకారం తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో 100 పేద కుటుంబాలను పీ4 ద్వారా దత్తత తీసుకున్న జీవీ ఆంజనేయులు దంపతులను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జీవీ ఆంజనేయులు నియోజకవర్గ ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జీవీకి "ఏ" గ్రేడ్ దక్కటంపై కేడర్లో ఉత్సాహం రెట్టింప్పైంది.

# పల్నాడు జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్





**పల్నాడు జిల్లా బ్యూరో, నరసరావుపేట, మార్చి 12, వి.ఎన్.కె. వార్త :** రానున్న వేసవిలో తీవ్రమైన ఎండ, వడదెబ్బలు, తాగునీటి కొరత వంటి సమస్యలను ఎదుర్కోవడానికి పల్నాడు జిల్లా యంత్రాంగం సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసింది. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాడేపల్లిలో మార్చి 10న ప్రవేశపెట్టిన హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ 2026 మార్గదర్శకాల మేరకు పల్నాడు జిల్లాలో జీరో క్యాజువాల్టీ (మానవ, పశు మరణాలు శూన్యం) లక్ష్యంగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. జిల్లా రెవెన్యూ అధికారి వి. నారద ముని, నరసరావుపేట ఆర్.డి.ఓ మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వారు తమ శాఖల వారీగా రూపొందించిన ముందస్తు ప్రణాళికలను వివరించారు.

**కీలక నిర్ణయాలు ..** వడదెబ్బ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతి సచివాలయం, ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో అవగాహన పోస్టర్లు తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. రాష్ట్ర విపత్తుల సంస్థ నుంచి వచ్చే హీట్ అలర్ట్‌లను వెంటనే ప్రజలకు చేరవేయాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణ చికిత్స అందించేందుకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్సీ)ల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిడాక్టర్ రవికి ఆదేశాలు జారీ చేశారు. బస్ స్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, కూడళ్లలో చలివేంద్రాలు (కూలింగ్ షెల్టర్లు) ఏర్పాటు చేసి, మజ్జిగ పంపిణీ చేయాలని నిర్ణయించారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట ప్రత్యేక వాటర్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడంతోపాటు మంచినీటి చెరువులను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల పని వేళలను సవరించారు. కూలీలు ఉదయం 7:00 నుండి 11:00 గంటల వరకు, సాయంత్రం 4:00 నుండి 7:00 గంటల వరకు మాత్రమే పని చేయాలి. మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల మధ్య బహిరంగ పనులు నివారించాలి. పని ప్రదేశాల్లో నీడ, తాగునీటి సౌకర్యం కల్పించడం తప్పనిసరి చేశారు. పశువులకు నీరు, పశుగ్రాసం అందుబాటులో ఉంచాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. వేసవిలో అగ్నిప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక శాఖతో సమన్వయం చేసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో డి.పి.ఓ ఈ. నాగేశ్వర్ నాయక్, ఆర్టీసీ ఆర్.ఎం రజిత కుమారి, వివిధ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం



### ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి తో పాటు భార్యను కూడా ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతించాలి


**వినుకొండ వి ఎన్ కే వార్త :** స్థానిక ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం గౌరవాధ్యక్షులు డాక్టర్ గోపన్నపరెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ సలహాదారు కే. హనుమయ్య, మాట్లాడుతూ ముఖ్యమైన ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ తన భార్య ఆర్టీసీ బస్సులో తనతోపాటు ఉచిత గా ప్రయాణించేందుకు అనుమతించాలని అలానే సూపర్ లగ్జరీ బస్సుల్లో రిటైర్డ్ ఉద్యోగితో పాటు తన భార్య కు కూడా ఉచిత ప్రయాణం బస్సు పాస్ ఇవ్వాలని, గ్రాట్యూటీ లీవ్ ఎన్కాష్మెంట్ ఉద్యోగులకు వెంటనే చెల్లించాలి అని,, హయ్యర్ పెన్షన్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, హైదరాబాద్ బర్కత్ పురా నుండి పిఎఫ్ ఆఫీసును విజయవాడకు తీసుకురావాలని, అందుకు ఆర్టీసీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని వారు కోరారు. యూనియన్ సెక్రటరీ వి. ఆనందం మాట్లాడుతూ రిటైర్డ్ అయిన ఎంప్లాయ్ కి తాను చేసిన క్యాజువల్ కాంట్రాక్టు కాలానికి సంబంధించి గ్రాడ్యుటి చెల్లించాలి లని, మినహాయించిన పిఎఫ్ మొత్తాలను రిటైర్డ్ అయిన రోజునే చెల్లించాలి, రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఎంప్లాయ్ వృద్ధాప్యంలో కనీస జీవనం సాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు ఇస్తున్న సామాజిక పెన్షన్, తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పించాలి అని వారు కోరారు.

హయ్యర్ పెన్షన్ కోసం అర్జీలు పెట్టే డీడీలు కొట్టడంలో మిస్ అయినవారికి మరొక అవకాశాన్ని కల్పించాలని, 1996 నుండి 2014 వరకు హయ్యర్ పెన్షన్ కోసం జీతాలలో మినహాయించుకున్న సొమ్మును వడ్డీతో సహా చెల్లించాలన్నారు. అని వారు డిమాండ్ చేశారు. ఈ .హెచ్ .ఎస్ ద్వారా ఆర్టీసీ వైద్యశాలలో రోజువారి మందులు ఇప్పించాలి.01 జనవరి 2020 తరువాత రిటైర్డ్ అయిన వారికి లీవ్ ఎన్కాష్మెంట్, గ్రాడ్యుటి, ఇతర సెటిల్మెంట్లు వెంటనే ఇవ్వాలి. అదేవిధంగా ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ మరణించినప్పుడు ఇచ్చే 25 వేల రూపాయలు మట్టి ఖర్చులు వారి భార్యలకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్కె సైదా, ట్రెజరర్ టి. ఏసు, సిహెచ్ నాంచారయ్య, జి.ఉపేంద్ర బాబు, ఎస్.కె మౌలాలి, కె. మస్తాన్ రావు, ఎం రామసుబ్బయ్య, సిహెచ్. నాగేశ్వరరావు, యం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి వారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు




**క్రోసూరు వి ఎన్ కే వార్త :** మండల కేంద్రమైన క్రోసూరులోని అభయాంజనేయ స్వామి వారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించినట్లు విగ్రహ దాత కాంద్రు కాశయ్య, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం సుప్రభాత సేవతో స్వామి వారికి మేలుకొపులు కార్యక్రమం అనంతరం ధ్వజారోహణం, అభిషేకం, హోమం, ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమంలో సుమారు 10 వేల మంది భక్తులు పాల్గొన్నట్లు తెలిపారు. విగ్రహ దాత కాంద్రు కాశయ్య అన్నదాన కార్యక్రమానికి 17 క్వింటాళ్ళ బియ్యం ఇచ్చినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సు తీసుకున్నారు. ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరుస్తున్నాయి. క్రోసూరులో భజనలు, కీర్తనలు,, హనుమాన్ చాలీసా పఠనంతో పరిసరాలు ఆధ్యాత్మికంగా మారింది. గత ఏడాది క్రోసూరుకు తలమానికంగా 32 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం సర్వాంగ సుందరంగా రూపు దిద్దుకొని ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. 32 అడుగుల ఎత్తులో క్రోసూరు ఉత్తరం దిక్కున చెరువు కట్టపై తూర్పు దిక్కుకు అభి ముఖంగా ఈ విగ్రహాన్ని నిర్మించారు. ఇప్పటికే విగ్రహ ప్రతిష్టకు సంబంధించి పూజా కార్యక్రమాలు, యగ్నాలు, యాగాలు, హోమాలు ప్రారంభమయ్యాయి. విగ్రహ ప్రతిష్టకు మంగళవారం అంకురార్పణ చేశారు. సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో ఈ విగ్రహాన్ని నిర్మించారు. క్రోసూరులో అత్యంత ప్రమాదాలు జరిగే స్థలంగా గుర్తించబడ్డ గ్రామానికి ప్రవేశించే మూలమలుపు వద్ద ఈ విగ్రహాన్ని నెలకొల్పారు. ఇదే స్థలంలో గతంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరగటంతో గ్రామ పెద్దలందరూ ఆలోచించి ఈ విగ్రహాన్ని శాంతి సూచకంగా ప్రజలందరికీ మేలు జరిగే విధంగా ఉండాలన్న ఉద్దేశంతో విగ్రహ నిర్మాణం పూర్తి చేసారు.



# దేశంలో పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**వినుకొండ విఎన్‌కె వార్త:** పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని, ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు అక్రమంగా అన్యాయంగా చేస్తున్న యుద్ధాన్ని నిలిపివేయాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం వినుకొండ పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్లో జరిగిన నిరసన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇజ్రాయిల్ దేశ అధ్యక్షుడు నేతన్యాహు లు అక్రమంగా అన్యాయంగా ఇరాన్ దేశ అధ్యక్షుడు అయతుల్లా అలీ ఖొమైని ని హత్య చేసి, ఇరాన్ పై చేస్తున్న అక్రమ యుద్ధాన్ని నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యుద్ధం ఫలితంగా ప్రపంచ దేశాలు ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతున్నారని పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు విపరీతంగా పెరిగిపోయి రవాణా రేట్లు పెరగటం మూలంగా సరుకుల రేట్లు కూడా పెరిగి అధిక ధరలు పెరుగుతాయని ఫలితంగా పేద ప్రజానీకం సామాన్య ప్రజలు కొనుగోలు శక్తి లేని బడుగు బలహీన వర్గాలు అల్లాడిపోతారని కావున వెంటనే యుద్ధాన్ని నిలిపివేయాలని భారత ప్రధాని కూడా అమెరికా ఇజ్రాయిల్ దేశాలకి విజ్ఞప్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక దేశ అధ్యక్షుడిని అక్రమంగా బంధించి జైలులో నిర్బంధించి అతనిపై విచారణ జరపటం మరొక దేశ అధ్యక్షుడిని అన్యాయంగా బాంబులు వేసి చంపడం అమెరికా ఇజ్రాయిల్ దేశాల అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్, నెతన్యాహు లు ఎవరు వీరికి ఎవరు అధికారం ఇచ్చారని వారు ప్రశ్నించారు? డోనాల్డ్ ట్రంప్, ప్రపంచ జడ్జి లాగా ఎవరైనా నియమించారా అంటూ ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ దుర్మార్గం పై ప్రపంచ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని ఆయన నిరసన తెలిపారు. వెంటనే యుద్ధాన్ని ఆపాలని దేశంలో అంతర్గతంగా పెరుగుతున్న గ్యాస్ ధరలు పెరగబోతున్న పెట్రోల్ డీజిల్ ధరలను అదుపు చేయాలని, రవాణా ఇబ్బందుల వలన జరగబోతున్న అధిక ధరలను అదుపులో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఐ ఏరియా నాయకులు రాయబారం వందనం, అప్పురాజు పవన్ కుమార్, కొప్పరపు మల్లికార్జునరావు, చీరాల అంజయ్య, దారువేముల మరియ బాబు, యూనిస్, వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, జీవి సత్యనారాయణ, బాబు, యేసు పాదం, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్పీజీ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన పనిలేదు





## జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహ

## జిల్లాలో వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా ఎల్పీజీ నిల్వలు ఉండేలా చర్యలు..

## ప్రత్యేకంగా కంట్రోల్ రూము 08647 252999 ఏర్పాటు

**పల్నాడు జిల్లా బ్యూరో, నరసరావుపేట మార్చి 12, వి.ఎన్.కె. వార్త :** ఇరాన్– ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం కారణంగా గ్యాస్ నిల్వలు తగ్గి, ధరలు పెరగనున్నాయని జరుగుతున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని, జిల్లాలోని వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా ఎల్పీజీ నిల్వలు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహ పేర్కొన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్, పౌరసరఫరాలు శాఖ అధికారులు, ఆయిల్ కంపెనీ ప్రతినిధులు, వివిధ గ్యాస్ ఏజన్సీ డీలర్లుతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య యుద్ధ పరిస్థితుల మూలంగా గ్యాస్ నిల్వలు తగ్గుతాయి, ధరలు పెరగనున్నాయి అనే అసత్య ప్రచారం నేపధ్యంలో జిల్లాలోని ఎల్పీజీ నిల్వలు, పంపిణి, పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు వంటి అంశాలతో ఈ సందర్భంగా జేసీ.. పౌరసరఫరాల శాఖ అధికారులతో చర్చించి, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జేసీ సంజన సింహ మాట్లాడుతూ.. ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య యుద్ధ పరిస్థితుల మూలంగా గ్యాస్ నిల్వలు తగ్గుతాయి, ధరలు పెరగనున్నాయి అనే అసత్య ప్రచారాలు నమ్మి వినియోగదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. వినియోగదారులు అవసరాలకు తగిన విధంగా ఎల్పీజీ నిల్వలు అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఇందుకు పౌర సరఫరా అధికారులు, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ వినియోగదారులకు అవసరమైన వంట గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలు, కేజీబీవీలు, వైద్య ఆరోగ్య శాఖ వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలకు, సాధారణ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది పడకుండా నిరంతరం గ్యాసు పంపిణీపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు జిల్లా పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూము ఏర్పాటు చేయడం జరిగిందని జేసీ తెలిపారు. గ్యాస్ సరఫరాపై ఏ విధమైన సందేహాలు, డొమెస్టిక్ (14.2 కేజీ)కు కంట్రోల్ రూమ్ నెంబర్–08647252999 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. కమర్షియల్ హోటళ్ళు, రెస్టారెంట్లు ఇతర వినియోగదారులకు అవసరమైన గ్యాస్ సరఫరా నేరుగా సంబంధిత ఆయిల్ కంపెని వెబ్ సైట్‌వద్ద హెల్ప్ డెస్క్‌లో నమోదు చేయడం ద్వారా గ్యాస్ సిలండర్లు పొందవచ్చని తెలిపారు. వినియోగదారులు గ్యాస్ రీఫిల్ బిల్లు ధర మాత్రమే చెల్లించాలని, గ్యాస్ డెలివరి సిబ్బందికి ఏ విధమైన అదనపు రుసుములు చెల్లించనవసరం లేదని, ఎవరైనా ఎక్కువ మొత్తం అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని జేసీ తెలిపారు. జిల్లాలో రోజుకు సుమారు 10,000 వరకు సిలండర్లు వినియోగం ఉంటుందని అంచనా వేసి, ఆ విధంగా వినియోగదారుల అవసరాల మేరకు గ్యాస్ సిలిండర్లు (రీఫిల్స్) అందుబాటులో ఉండేలా చూసుకోవాలని గ్యాస్ ఏజన్సీలు చర్యలు తీసుకోవాలని జేసి ఆదేశించారు.

ప్రభుత్వం రాయితితో ఇచ్చే డొమెస్టిక్ సిలండర్లు వాణిజ్య అవసరాల నిమిత్తం వినియోగం చేయరాదని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై నిత్యావసర సరుకుల చట్టం, 1955 అనుసరించి కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్యాస్ సిలండర్లు అక్రమ నిల్వ చేసి, కృత్రిమ కొరత సృష్టించి వినియోగదారులకు అందుబాటులో లేకుండా చేసే వ్యక్తులు, సంస్థలు, ఏజన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రసాదరావు, హెచ్. సి. ఎల్, ఐ ఒ సి ఎల్ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు శ్రీ రామరక్ష హెచ్పీవి వాక్సిన్...





**రెంటచింతల వి ఎన్ కే వార్త :** యుక్త వయస్సులో ఉన్న 14, 15 సంవత్సరాల బాలికలకు హెచ్పీవి వాక్సిన్ శ్రీ రామరక్ష అని స్థానిక పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ రెడ్డి, డాక్టర్ రమాదేవి అన్నారు. గురువారం రెంటచింతల పీహెచ్సీలో మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినిలకు ఆరోగ్య కార్యకర్తలచే హెచ్పీవి వాక్సిన్ చేయించి మాట్లాడారు. ఈ వాక్సిన్ (టీకా) వేయించుకోవడం వలన బాలికలకు భవిష్యత్లో గర్భాశయ కాన్సర్, రొమ్ము కాన్సర్ వంటి వ్యాధులు రావన్నారు. సుమారు రూ.10 వేలు విలువైన ఈ టీకాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చి బాలికలకు ఉచితంగా వేయిస్తున్నట్లు తెలిపారు. 2011 మార్చి నుంచి 2012 ఫిబ్రవరి 28 లోపు పుట్టిన బాలికలకు మాత్రమే ఈ వాక్సిన్ వేయడం జరుగు తుందన్నారు. స్థానిక పీహెచ్సీలో ప్రతి రోజు ఉదయం 10 గం. నుంచి సాయంత్రం 4 గం. వరకు వాక్సిన్ వేస్తారని ఈ సమయం లో బాలిక వద్ద తల్లిదండ్రులలో ఎవరో ఒకరు తప్పు కుండా ఉండాలని సూచించారుఈ అవకాశాన్ని రెంటచింతల మండలం లోని 14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లల తల్లిదండ్రులు తప్పక వినియోగించుకొని మీ పిల్లలకు బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా నివారించుకోగలరు. ఈ వ్యాక్సిన్ బయట అయితే సుమారు 10000/- వరకు ఉంటుందని కానీ పీహెచ్సీలో పూర్తిగా ఉచితంగా అందిస్తారు. అని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలియజేశారు. వ్యాక్సిన్ వేసిన అనంతరం సర్టిఫికెట్ కూడా పొందడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమాదేవి, హెల్త్ సూపర్ వైజర్ ఎన్. కోటేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్తలు, పీహెచ్ని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సుపరిపాలన కోసం కృషిచేద్దాం..



**రెంటచింతల వి ఎన్ కే వార్త :** రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సుపరిపాలన కోసం మనమందరం సమిష్టిగా కృషి చేద్దామని మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం వైఎస్సార్ సీపీ 16 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో రెంటచింతల లోని జండాచెట్టు సెంటర్లో నున్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నేతలతో కలిసి పార్టీ జండాను ఆవిష్కరించి అనంతరం కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆయన కేక్ను కట్ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా 2019 సార్వత్రిక ఎన్నిక ఆ సమయంలో ఇచ్చిన హామీలను 2019 - 2024 వరకు అమలు చేసిన మాజీ సీఎం జగనన్నను మళ్ళీ 2029 ఎన్నికలలో గెలిపించుకునేందుకు గ్రామాలలలో పార్టీని భలోపేతం చేద్దామన్నారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ జిల్లా నాయకులు ఏరువ ప్రతాప్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు పులిహోరం వంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఏరువ ప్రతాప్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు పాముల సంపూర్ణమ్మ, పార్టీ నాయకులు మద్దిరాల కృష్ణారెడ్డి, కొమ్మారెడ్డి మర్రెడ్డి, నవులూరి చెన్నా రెడ్డి, పేర్ల ముత్తయ్య, గొలమారి శ్రీనివాసరెడ్డి, పాతపాటి పిచ్చిరెడ్డి, ఆదూరి సాగర్ మర్రెడ్డి, చింతా సుబ్బారావు, మున్నా చంద్రం, సీహెచ్ మల్లారెడ్డి, గోలి నాగేశ్వరరావు, యర్రెడ్డు శ్రీనివాసరెడ్డి (రంగా), యర్రెడ్డు చంద్రారెడ్డి, పులి కోటిరెడ్డి, గుండా కిశోర్, కర్నాటి గోపి తదితరులున్నారు..

### ప్రజల ఆశలు, ఆశయాలు, ఆశీర్వాదాలతో

# ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



### పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

### ఘనంగా అమరావతిలో వైసిపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అమరావతి వి ఎన్ కే వార్త :** ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ,పేదల కన్నీళ్లు తుడిచే సంకల్పంతో ఏర్పడిన పార్టీ, సామాన్యుడి జీవితంలో వెలుగులు నింపే లక్ష్యంతో ముందుకు వచ్చిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన అమరావతిలో మాజీ శాసనసభ్యులు, పెదకూరపాడు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి నంబూరు శంకరరావు పార్టీ నాయకులతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అకాల మరణంతో కోట్లాది మంది పేదలు తమకు అండగా నిలిచే నాయకుడిని కోల్పోయారని అన్నారు. ఆ సమయంలో ప్రజల ఆశయాలు ఆగిపోకూడదని, పేదల భవిష్యత్తు చీకటిలో మునిగిపోకూడదని సంకల్పించిన నాయకుడు వైఎస్ జగన్ అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో అనేక కుట్రలు, కష్టాలు, అన్యాయాలు ఎదురయ్యాయని, అయినప్పటికీ ఆయన ఎక్కడా వెనక్కి తగ్గలేదన్నారు. ప్రజల కోసం చేసిన ఆ నిరంతర పోరాటమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది అయిందన్నారు.ఆ పోరాటానికి ప్రజలు ఇచ్చిన తీర్పుతో 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. జగన్ పాలన కేవలం పరిపాలన మాత్రమే కాకుండా పేదల జీవితాలను మార్చిన సంక్షేమ విప్లవమని అన్నారు.రైతులకు అండగా నిలిచిన పాలన, విద్యార్థులకు భవిష్యత్తు ఇచ్చిన పాలన,మహిళలకు గౌరవం తీసుకొచ్చిన పాలన, పేదల ఇళ్లలో వెలుగు నింపిన పాలన గా జగన్ ప్రభుత్వం నిలిచిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో దాదాపు 99 శాతం అమలు చేసి మాట నిలబెట్టుకున్న నాయకుడు జగన్ అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పేదల కోసం ఇంత విస్తృతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. గ్రామ,వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థలు ప్రభుత్వాన్ని ప్రజల గడప వద్దకు తీసుకువచ్చిన గొప్ప పరిపాలనా విప్లవమని ఆయన అన్నారు.మార్చి 12న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు, ప్రతి అభిమానికీ శంకరరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నిజమైన బలం కార్యకర్తలు, నాయకులు, ప్రజలేనని అన్నారు. వారి చెమట, వారి త్యాగం, వారి నమ్మకమే వైసీపీ పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చిందన్నారు. ప్రజల కోసం, పేదల హక్కుల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఎప్పటికీ కొనసాగుతుందని శంకరరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంపా జ్వాలా లక్ష్మీనరసింహారావు, నిమ్మా విజయసాగర్ బాబు, ఈదా సాంబిరెడ్డి, భవిరిశెట్టి హనుమంతరావు, మంగిశెట్టి కోటేశ్వరరావు, ఆలా లక్ష్మీనారాయణ, నాయుడు రాంబాబు, నాయుడు సాంబశివరావు,చిలకా సాంబయ్య, వెంపా వాసు, నిమ్మా రాము,మాదాసు రాంబాబు, గుంటూరు కుమారి, ఏకుల అన్నపాములు, గుబ్బా వెంకటేశ్వరరావు, పాపారావు, నరుకుళ్ళపాడు శంకర్, రోశిబాబు, చికెన్ అల్లాభక్షు, షేక్ ఆదాం, షేక్ సల్మాన్ తో పాటు అమరావతి మండల పరిధిలోని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు అన్నదాత సుఖీభవ నిధుల విడుదల

## రైతుల ఖాతాల్లో రూ.135.48 కోట్ల జమ

## జిల్లాలో 2,40,530 మందికి ప్రయోజనం



**పల్నాడు జిల్లా బ్యూరో, నరసరావుపేట మార్చి 12, వి.ఎన్.కె. వార్త :** అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ పీఎం–కిసాన్' పథకం కింద, రాష్ట్రంలోని అర్హులైన రైతులకు మూడవ విడత ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పథకం ద్వారా భూమి కలిగిన రైతు కుటుంబాలకు, ఆర్ఓఎఫ్ఆర్ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు ఏడాదికి మొత్తం రూ. 20,000 చొప్పున (అన్నదాత సుఖీభవ నుంచి రూ. 14,000, పీఎం–కిసాన్ నుంచి రూ. 6,000) మూడు విడతల్లో ప్రభుత్వం అందజేస్తోంది. ప్రభుత్వం మూడవ విడత నిధులను రూ.6,000 చొప్పున శుక్రవారం రైతుల ఖాతాల్లో జమచేయనుంది.

**మూడవ విడత వివరాలు:** 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, మూడవ విడత నిధులను మార్చి 13న ప్రభుత్వం విడుదల చేయనుంది. దీని కింద అన్నదాత సుఖీభవ పథకం నుంచి రూ. 4,000, పీఎం–కిసాన్ పథకం నుంచి రూ. 2,000 కలిపి, మొత్తం రూ. 6,000 లబ్ధిదారులైన రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. మొదటి విడతగా 2025 ఆగస్టు 2న, రెండవ విడతగా 2025 నవంబరు 19 రైతుల ఖాతాల్లో రూ.7,000 చొప్పున జమ చేయడం జరిగింది.

**కార్యక్రమ వివరాలు:** అన్నదాత సుఖీభవ–పిఎం –కిసాన్ మూడవ విడత నిధుల విడుదలకు సంబంధించి రాష్ట్ర స్థాయి కార్యక్రమం శుక్రవారం కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని నగదు జమ చేస్తారు. అదే రోజు జాతీయ స్థాయి కార్యక్రమాన్ని గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని గువాహటిలో సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభించనున్నారు.

**సద్వినియోగం చేసుకోవాలి - పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

అన్నదాత సుఖీభవ– పిఎం–కిసాన్ పథకం ద్వారా జిల్లాలో మూడవ విడతలో మొత్తం 2,40,530 మంది రైతులు ప్రయోజనం పొందనున్నారు. వీరి ఖాతాల్లో సుమారు రూ. 135.48 కోట్ల ఆర్థిక సహాయం జమ కానుంది. ఈ నగదును రైతులు తమ తదుపరి పంట సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాల కోసం వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా కోరారు.

# ఇరాన్‌పై బాంబు దాడులను ఆపాలి




పిడుగురాళ్ల వినుకొండ వార్త :గురువారం బాంబుల దాడులను నిలుపుదల చేయాలని కోరుతూ పిడుగురాళ్లపట్నంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ సిలిండర్ తో నిరసన తెలిపారు .ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ పెట్టుబడిదారీదేశం మ యినా అమెరికా తమ వాణిజ్య అవసరాల కోసం,ఇతర దేశాలపై సంకాలను విపరీతంగా వీధీస్తు, వీటిని అమలు చేయని దేశాలపై యుద్ధం ప్రకటిస్తుందని, దీనిలో భాగంగానే అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు, ఇరాన్ దేశం పై బాంబుదాడులు చేసి,యుద్ధం ప్రకటించేయని, దీని వలన ఆ దేశంలో ఉన్న పెట్రోల్, గ్యాస్,ఉత్పత్తులను స్వాధీనం చేసుకోవాలని అక్కస్తో యుద్ధం చేస్తున్నాయని, యుద్ధం వల్ల నా దేశంలో ఆర్థికంగా, పురాణాష్టం జరగటమే కాకుండా, యుద్ధం వలన ఆ దేశ ఉత్పత్తిలపై ఆధారపడిన దేశాలూ సైతం ఇబ్బందులు పడుతున్నాయని, దీనివలన గ్యాస్,పెట్రోల్,డీజిల్ వంటి ఉత్పత్తులు కృత్రిమ కొరత సృష్టించడం వలన ఆదేశాల్లో అవి ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, ఇబ్బందులు పడుతున్నారని, కావున యుద్ధాన్ని వెంటనే నిలుపుదల చేయాలని,శాంతి చర్చలు జరిపి సమస్య పరిష్కరించాలని,ఆయన పేర్కొన్నారు. అమెరికా తన వాణిజ్య అవసరాల కోసం, వెనిజులా దేశం అధ్యక్షుడు నికోలస్ మధుర రోఆయన భార్యను కిడ్నాప్ చేయడం సిగ్గుచేటని ఆయన ఆరోపించారు. కావున నిత్యవసర వస్తువుల ధరలను, ప్రజలకు అందుబాటులో తేవాలని, గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలపై ప్రభుత్వం అదుపు చేయాలని, కృత్రిమ సృష్టి కృత్రిమ కొరత సృష్టించిన వారిపై చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో షేక్ బాబు, రామకృష్ణ,రాఘవులు, బుర్ర ఏసుదాసు, మీసాలు జయరాజు, మీసాల ఏసు దానం, అశోక్, సామ్రాట్, కోట పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

# 14 గ్రామాలకి ప్రతిరోజు శుద్ధ జలాన్ని సరఫరా చేస్తున్నాము

### బుచ్చిపాలెం వాటర్ స్కీం నిర్వాహకులు పరుచూరి నాని



**పెదకూరపాడు వి ఎన్ కే వార్త :** అమరావతి మండలం పరిధిలో 5 గ్రామాలకు, పెదకూరపాడు మండల పరిధిలోని 9 గ్రామాలకు జల జీవన్ మిషన్ ద్వారా బుచ్చియ్య పాలెం వాటర్ స్కీం నుండి నిత్యం శుద్ధ జలాలను అందిస్తుంటే టిడిపిలోనే కొందరు వ్యక్తులు మాపై అసత్య ప్రచారం చేస్తున్నారని బుచ్చియ్య పాలెం వాటర్ స్కీం నిర్వాహకులు పరుచూరి నాని అన్నారు. బుచ్చియ్య పాలెం వాటర్ స్కీం వద్ద గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరుచూరి నాని మాట్లాడుతూ గత తొమ్మిది నెలల నుండి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఆయా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. టెండర్ దక్కకపోవడంతో సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణ సమయంలో కొన్ని పైపు లైన్లు మరమ్మత్తులకు గురి కావడం తో ఒకటి రెండు రోజులు మినహా నీటి సరఫరా ఎప్పుడు ఆపలేదన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలని సూచించారు. వారంలో రెండు పర్యాయాలు ల్యాబ్ రిపోర్టు ఆధారంగా శుద్ధ జలాలను అందిస్తున్నామన్నారు. బుచ్చియ్యపాలెం గ్రామంలో జరిగే అభివృద్ధిని నిరంతరం అడ్డుపడి ఆటంకాలు సృష్టిస్తున్నారని వాపోయారు. గ్రామంలో ఇప్పటివరకు కోటి రూపాయలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సహకారంతో చేశామన్నారు. కొందరు వ్యక్తులు స్వార్థంగా వ్యవహరిస్తూ మనోవేదనకు గురి చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. స్కీంలో 14 మంది సిబ్బంది పనిచేస్తున్నారని వారికి జీతాలు ఇవ్వటం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలలు మాత్రమే జీతాలు ఆగాయని గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో గ్రామ సర్పంచ్ క్రాప పద్మజ, మాజీ సర్పంచ్ వీరశివుడు, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు



(మొదటిపేజీ తరువాయి)

ఈ ప్రాజెక్ట్ కోసం జువ్వలదిన్నె పిషింగ్ హార్బర్ వద్ద మొదటి దశ కింద 29.58 ఎకరాల భూమిని కూటమి ప్రభుత్వం లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఇందులో 7.58 ఎకరాల వాటర్ ఫ్రంట్ ల్యాండ్ కూడా ఉంది. 2026 నవంబర్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఈ ప్రాజెక్ట్ మొత్తం 200 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్నారు. షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్ మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి. ఈ ప్రాజెక్ట్ బ్లూ ఎకానమీ, మారిటైం ఇన్నోవేషన్ ను బలోపేతం చేయడంతో పాటు ఏపీని మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా నిలపనుంది.

అంతకుముందు నెల్లూరు జిల్లాకు చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు బోగోలు మండలం కప్పరాలతిప్ప వద్ద ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రశాంతి రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, పి.సునీల్ కుమార్, విజయ శ్రీ, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఎమ్మెల్సీలు బీద రవి చంద్ర యాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బల్లి కల్యాణ చక్రవర్తి, సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, సీఈవో కెప్టెన్ నికుంజ్ పరాశర్, సీహెచ్ ఆర్వో శ్రీమతి సన్యుక్తా సింగ్, ఆర్కేపీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.















# విలువలు, విశ్వసనీయతకు మారుపేరు వైఎస్సార్‌సీపీ



**వైసీపీ దేశంలోనే ఒక మార్క్‌గా నిల్చింది**

**రాష్ట్రంలోనే కాదు.. దేశ రాజకీయాల్లోనూ ప్రబలమైన పార్టీ**

**వైఎస్సార్‌సీపీ నా ఒక్కడిదే కాదు. కోట్లాది అభిమానులది**

**వైఎస్సార్‌ను గుండెలో పెట్టుకున్న ప్రతి ఒక్కరిది**

**వైయస్ జగన్ స్పష్టీకరణ**

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం.**

**మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలతో నివాళులర్పించి, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి.**

తాడేపల్లి, వి.ఎన్.కె. న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు. దీంతో పార్టీ కార్యాలయం జనసంద్రంగా మారింది. మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలు సమర్పించి నివాళులర్పించిన వైయస్ జగన్, ఆ తర్వాత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వందలాదిగా తరలి వచ్చిన పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా వైయస్ జగన్ ఏమన్నారంటే.. మన పార్టీ ఆవిర్భవించి ఈరోజుకు 15 ఏళ్లు పూర్తి. 2011, మార్చి 12న పుట్టిన మన పార్టీ, ఈరోజుకి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఇంకా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది దేశంలోనే ఒక మార్క్‌గా నిల్చింది. రాష్ట్రంలోనే కాదు, దేశ రాజకీయాల్లోనే ప్రబలంగా మన పార్టీ కనిపిస్తోంది. 15 సంవత్సరాల క్రితం ఈ పార్టీ ఎలాంటి పరిస్థితుల్లో పుట్టింది అనేది మనం ఒకసారి జ్ఞప్తి చేసుకుంటే.. ఆరోజు నల్లకాలువలో ఇచ్చిన ఒక మాట, మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన, ఎదుగుదలకు కారణమైంది. ఆ ఒక్క మాట నా కుటుంబ పరిస్థితులు మార్చింది. రాష్ట్రంలో దశ, దిశ మార్చింది. ఆ ఒక్క మాట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంకురార్పణకు శ్రీకారం చుట్టింది. విలువలతో కూడిన రాజకీయాలు మర్చిపోయి ఉన్న పరిస్థితుల మధ్య.. విలువలు, విశ్వసనీయత అన్న పదాలకు అర్థం చెబుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టుక, ఆ తర్వాత ఎదుగుదల కొనసాగింది. ఈరోజు నేను ఒకటే చెబుతున్నాను. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది ఒక్క జగన్‌ది మాత్రమే కాదు. కొన్ని కోట్ల మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులది. వైఎస్సార్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న నా కుటుంబ సభ్యులది అని నేను గర్వంగా చెబుతున్నాను. ఆరోజు జగన్ అనే వాడు ఒకే ఒక్కడు. కానీ, జగన్ ఏనాడూ భయపడలేదు. ఆరోజు కాంగ్రెస్ పార్టీ.. ఇక్కడ, దేశంలో అధికారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ కలిసి కుట్రలు, కుతంత్రాలు పన్నిన పరిస్థితి చూశాం. కానీ, జగన్ ఏనాడూ భయపడలేదు. కారణం జగన్‌కు నమ్మకం ఉన్నది పైన ఉన్న దేవుడు. కింద ఉన్న మీమీద మాత్రమే అని గర్వంగా చెబుతాను





నేను నమ్ముకున్న నా ప్రజలు, నేను నమ్ముకున్న నా దేవుడు.. ఇద్దరూ తోడుగా ఉండి నన్ను నడిపించారు. ఈరోజు నేను చెబుతున్నాను. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా విలువలు, విశ్వసనీయతకు ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని, నాతో పాటు నడిచే ప్రతి కుటుంబ సభ్యుడు కూడా కాలర్ ఎగరేసుకుని.. అదిగో అతడే మా నాయకుడు, అదిగో అదే మా పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని గర్వంగా చెప్పుకు నేలా ఈ పార్టీ అడుగులు వేస్తుందని చెప్పి, మరొక్కసారి మీ అందరికి కూడా వినమ్రంగా, వినయపూర్వకంగా, మీ అందరి ప్రేమాభిమానాలకు మరొక్కసారి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు మరొక్కసారి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైఎస్సార్‌ను అభిమానించే ప్రతి గుండెకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ కూడా ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇంకా వైఎస్సార్‌ను ప్రేమించే ప్రతి గుండె, ఏ రాష్ట్రంలో ఉన్నా, ఆ ప్రతి గుండెకు ఈరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ వైయస్ జగన్ ప్రసంగాన్ని ముగించారు. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రజా ప్రతిన్యిధులు, సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలతో పాటు, పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed by Yendluri Srinivasa Rao, Published by Yendluri Srinivasa Rao, Owned by Yendluri Srinivasa Rao, Printed at Sri Kanaka Bhargav Offset Printers, D.No.3-1514/1, Anjaneya Colony, Reddypalem, Guntur -1, Published at D.No. 30-679, Opp. Keerthi Deluxe, Enugupalem Road, Vinukonda, Guntur Dist., Cell:94407 29604, Editor: Yendluri Srinivasa Rao, RNI Registration No.: APBIL/2018/76841